నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 7 ఏప్రిల్ 2023

# కోటి మందికి కంటి పరీక్షలు













- తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**నవతెలంగాణ -సదాశివపేట**

50 రోజులలో కోటి మందికి కంటి వెలుగు పరీక్షలు చేశామని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. 50 రోజులలో కోటి మందికి కంటి వెలుగు పరీక్షలు పూర్తి చేసిన సందర్భంగా గురువారం మంత్రి హరీశ్‌రావు, హెల్త్ డిపార్ట్మెంట్ కమిషనర్ శ్వేతా మహంతి సదాశివపేటలో కేక్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్వేతా మహంతి మాట్లాడుతూ తక్కువ రోజులలో కోటి మందికి స్క్రీనింగ్ చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ 29 లక్షల మందికి కంటి అద్దాలు ఇచ్చామన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను చూసి పక్క రాష్ట్రాల సీఎంలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పేద అవ్వకు, తాతకు రూ.2 వేల పింఛన్ ఇచ్చి సీఎం కేసీఆర్ పెద్ద కొడుకులా మారాడన్నారు. కోటి మందికి పరీక్షలు పూర్తి చేస్తే అందులో 53 శాతం ఆడవాళ్లు ఉన్నారని తెలిపారు. ట్రాన్స్‌జెండర్స్ 3,779 మంది కంటి అద్దాల కోసం స్క్రీనింగ్ చేసుకున్నారని తెలిపారు. 7 వేల గ్రామ పంచాయతీలు, 2,339 మునిసిపల్ వార్డులలో పరీక్షలు పూర్తయినట్లు తెలిపారు. 29 లక్షల మందికి కంటి అద్దాలు ఇచ్చామన్నారు. 950 మంది డాక్టర్లకు ఉద్యోగాలు ఇచ్చామనాశ్రీను. సర్కారు దవాఖానల్లో 84 శాతం కాన్పులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. డి డయాగ్నస్టిక్స్ ద్వారా 57 రకాల వైద్య సేవలు అందించబోతున్నామన్నారు. రూ.400 కోట్లు ఖర్చుపెట్టి ఎంసీహెచ్ హాస్పిటల్స్ తయారు చేస్తున్నామన్నారు. ఈ నెల 16న న్యూట్రిషన్ కిట్లను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, హెల్త్ డిపార్ట్మెంట్ కమిషనర్ శ్వేత మహంతి, జిల్లా జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు చిల్ల మల్లన్న, కౌన్సిలర్లు పులిమామిడి రాజు, నల్ల శివలక్ష్మి సత్యం గౌడ్, వడ్ల మహేశ్వరి వీరేశం, గుండు రవి, సాతాని శ్రీశైలం, ఆకుల శివకుమార్ , పట్టణ యూత్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**మండల ప్రజా పరిషత్ భవనానికి మంత్రి భూమిపూజ**

సదాశివపేట ఎంపీపీ కార్యాలయ నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు గురువారం భూమిపూజ చేశారు. రూ.కోటితో భవన నిర్మాణం పూర్తి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్, జిల్లా జడ్పీ చైర్మన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి గారు, ఎంపీపీ పూజా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, ఎంపీటీసీ సునీత సుధాకర్, వెల్టూర్ సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి, మద్దికుంట సర్పంచ్ ఆరిఫ్ ఉద్దీన్ , కంబాలపల్లి సర్పంచ్ పెద్ద గొల్ల శ్రీహరి, నంది కంది సర్పంచ్ కుందెన రాజు, పలు గ్రామ సర్పంచులు, సలావుద్దీన్,నవీన్ కుమార్, శ్రీనివాస్, కృష్ణ, శేఖర్,మధు, సంగమేశ్వర్, అమరేందర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

**ఎల్గోయి గ్రామానికి మంత్రి వరాల జల్లు**

**నవతెలంగాణ - ఝరాసంగం**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇండ్లల్లో దీపాలు వెలిగించిన రోజులు ఎన్నో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి హరీశ్‌రావు, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌లతో కలిసి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ముందుగా శిలాఫలక ముందు కొబ్బరికాయ కొట్టి విద్యుత్ కేంద్రం పరిసరాల్లో మొక్క నాటి నీళ్లు పోశారు. నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ముందుగా క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యుత్ సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే గ్రామంలో రూ.1.70 లక్షలతో విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ గ్రామం భూములను చాలా కోల్పోయిందని ప్రభుత్వం నుంచి ఏ పథకాన్ని అయినా వాటి ఫలాలను గ్రామస్తులకు అందజేస్తామన్నారు. గ్రామంలో కులాలవారీగా జనాభా ప్రాతిపదికన కమ్యూనిటీ భవనాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. గ్రామంలో త్వరలో ప్రారంభించబోయే గృహలక్ష్మీ పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి లే అవుట్ ఏర్పాటు చేసి ఇండ్ల పట్టాలను తానే స్వయంగా వచ్చి లబ్ధిదారులకు అందిస్తానన్నారు. టీఎస్ఐసీవారితో మాట్లాడి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కోటి రూపాయలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని దళితులకు మరిన్ని దళిత బంధు యూనిట్లను మంజూరు చేస్తామన్నారు. సెర్ప్ మహిళలకు ఇప్పటికే వడ్డీ లేని రుణం మంజూరు చేశామని, జూన్ నెలలో రెండో విడత మళ్లీ వడ్డీ లేని రుణం మంజూరు చేస్తామన్నారు. అంతకుముందు సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ చేసినందుకు స్వీట్లు తినిపించారు. కర్ణాటక రాష్ట్రంలో బీజేపీ ఉదంతాలను మనం గమనించాలని కార్యకర్తలను ఉద్దేశించి పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలు ఎన్నో అమలవుతున్నాయన్నారు. సభ అనంతరం సీడీసీ చైర్మన్ మాతృమూర్తికి నివాళులర్పించారు. మండలంలోని కుప్పానగర్, చీలపల్లి గ్రామ శివారులో గల మల్లయ్య గిరి ఆశ్రమాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఎంపీపీ కటికే దేవదాస్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బొగుల జగదీశ్వర్, గ్రామ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుజాత, ఆర్ఐ రామారావు, ఏపిఎం బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ధనరాజ్, నాయకులు విజేందర్ రెడ్డి, ఎజాస్ బాబా, ఎస్.కె ఆఫీజ్, అజీజ్, గుండప్ప, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో విద్యార్థుల పాత్ర అభినందనీయం



**నవ తెలంగాణ సిద్ధిపేట అర్బన్**

సమాజ సేవలో విద్యార్థుల పాత్ర అభినందనీయమని సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి ఎంపీటీసీ నాగుల స్రవంతి ప్రశాంత్ అన్నారు. గ్రామంలో గత ఐదు రోజులపాటు జరిగిన ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 క్యాంపు గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ డాక్టర్ మహేష్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ భైరయ్య పాల్గొని విద్యార్థులకు సూచనలను సలహాలను చేశారు. ఏడు రోజులపాటు గ్రామంలో శ్రమదానం నిర్వహించి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి సామాజిక సేవలో తమ వంతు పాత్ర పోషించిన విద్యార్థులను స్థానిక ఎంపీటీసీ అభినందించారు. చదువుతోపాటు సమాజ సేవలో కూడా విద్యార్థులు యువత ముందుండాలని ఈ సందర్భంగా వారు సూచించారు. అనంతరం శ్రమదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. నాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు.

## నాటి నేత పనిముట్టు స్పూల్ని గుర్తించిన శ్రీనివాస్

**నవతెలంగాణ-చేర్యాల**



చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని పాటిగడ్డ మీద అరుదైన మట్టి పనిముట్టు స్పూల్ (నూలుచుట్టే గిలక)ను గురువారం కొత్త తెలంగాణ చరిత్ర బృందం అన్వేషకుడు కొలిపాక శ్రీనివాస్ గుర్తించారు. రెండువేల యేండ్ల పూర్వపు ఈ మట్టి పనిముట్టు నేత పనిలో పనికొచ్చే అరుదైన పరికరం దారం వడికి, కండెలు చుట్టడానికి పనికొచ్చే కదురుకు ముందరి రూపం ఈ స్పూల్ అని తెలిపారు. చిన్న గిలక లెక్క వుండే ఈ పనిముట్టును దారం చుట్టడానికి ఉపయోగించేవారని, ఈ స్పూల్ మధ్యలో వుండే రంధ్రంలో కట్టెపుల్ల నుంచి కదురులెక్క తిప్పడం,లేదా దారప్పోగుల్ని వేగంగా చుట్టడానికి గిలకలెక్క వాడకం చేసేవారన్నారు.మట్టితో చేయబడిన ఈ స్పూల్ ఇసుక మట్టితో చేసినట్టుందని, మట్టిలో ఉండిపోవడం వల్ల పైపొర తొలుచుకుని పోయిందని తెలిపారు. ఈ మట్టి స్పూల్ 2 సెం.మీ.ల మందం, 3 సెం.మీ.ల వెడల్పున్న గిలక అని అన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**నవ తెలంగాణ- గజ్వేల్**

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జడ్పిటిసి పంగ మల్లేశం అన్నారు. గురువారం గజ్వేల్ మండలం పిడిచేడు గ్రామస్తులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టి వందలాది సంక్షేమ పథకాలలో ఒకటైన బృహత్తర పథకం పేదవాడి కల ను నిజం చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం ఇదివరకు ఉన్నటువంటి ప్రభుత్వాలు ఏ పేదవాడి కూడా ఇలాంటి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేకపోయారన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నటువంటి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని కొనియాడారు. కార్యక్రమంలో గజ్వేల్ తాసిల్దార్ బాలరాజు, సంతోష్ గ్రామ సర్పంచి ఎంపీటీసీ రాజేశ్వరి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ రాములు టిఆర్ఎస్ నాయకులు అశోక్ రెడ్డి, మద్దిరాజు రెడ్డి, రమేష్ ప్రభాకర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం పోరాడాలి

- కార్మికవర్గాన్ని ఏకతాటిపై నడిపిన పోరాట యోధుడు బిటి.రణదివే
- బీటీ రణదీవే వర్ధంతి సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- సామాజిక వారోత్సవాల్లో 'సామాజిక సమస్యలు- కార్మిక వర్గం కర్తవ్యం'పై సెమినార్



**నవతెలంగాణ-సంగారెడ్డి**

'భారత దేశ కార్మికవర్గాన్ని ఏకతాటిపై నడిపిన పోరాట యోధుడు బీటీ రణదీవే. సంఘటితంగా పోరాడితేనే సమస్యలు, హక్కులు సాధించు కోగలం' అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. గురువారం సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్లో జరిగిన బీటీ రణదీవే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అధ్యక్షతన సామాజిక సమస్యలు- కార్మిక వర్గం కర్తవ్యం అంశంపై సెమినార్ నిర్వహించారు. అనంతరం కామ్రేడ్ బీటీ రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు కామ్రేడ్ బీటీ రణదీవే అన్నారు. కార్మిక వర్గంలో ఐక్యత సాధించడం ద్వారానే దోపిడీని అంతం చేయగలమని అంశాన్ని ముందుకు తెచ్చారన్నారు. దేశంలో అనేక యూనియన్లుగా చీలిపోయిన కార్మికులను ఒకే వేదిక మీదికి తేవాలన్నారు. ఈ కృషి వల్ల దేశంలో సరళీకరణ విధానాల వల్ల జరిగిన సమ్మెలు జయప్రదమయ్యాయని గుర్తు చేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాడి జైలు జీవితాన్ని గడిపారని అన్నారు. ఆయన జీవితం ట్రేడ్ యూనియన్ ఉద్యమమే ఊపిరిగా సాగిందని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సామాజిక వివక్షతను కార్మిక వర్గంలో గుర్తించి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు మైనార్టీలు, మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక అంశాలను ఎదిరిస్తేనే సామాజిక న్యాయాన్ని సాధించుకోగలమన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 14 వరకు సామాజిక న్యాయవారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 13న రాష్ట్ర వ్యాప్తంగా 10 కే వాక్ ఫర్ సోషల్ జస్టిస్ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, సామాజిక సమస్యలపై సంతకాల సేకరణ, సర్వేలు, సంఘీభావ నిధి సేకరించాలని నిర్ణయించామని తెలిపారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మాణిక్, పీఏసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ సర్దార్ మాట్లాడుతూ బీటీ రణదీవే జీవితం ట్రేడ్ యూనియన్ ఉద్యమమే ఊపిరిగా సాగిందన్నారు. కార్మికులు కేవలం ఆర్థిక పోరాటానికే కాదు, దేశంలో ఉన్న కుల వ్యవస్థలో కూడా తీవ్రమైన సామాజిక వివక్షతను ఎదుర్కొంటున్నారని దానిపై పరిశోధన జరిపిన నాయకుడన్నారు. కార్మికులు సామాజిక ఉద్యమాలకు సైతం సంఘీభావంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో వివిధ పరిశ్రమ యూనియన్ల నాయకులు కొండల్ రెడ్డి, బాలరాజు, వెంకటరెడ్డి, దేవరాజ్, అమర్, ప్రవీణ్, శ్రీనివాస్, బిక్షపతి, లక్ష్మీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

- మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్**

మెదక్ జిల్లాలో పదో తరగతి థర్డ్ లాంగ్వేజ్ ఆంగ్ల పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం హవేళిఘనాపూర్ మండలం సర్దనలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధాన సరళిని పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా హాలులో విద్యార్థులకు కల్పించిన మౌళిక వసతులను పరిశీలించి నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా చూడాలన్నారు. పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు, తాగు నీటి వసతి సౌకర్యాలు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను పరిశీలించి ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఏ.యెన్.ఏం. కు సూచించారు. పరీక్షా కేంద్రంలో ఎవ్వరిని కూడా ఎలక్ట్రానిక్ పరికారలు, సెల్ ఫోన్ అనుమతించవద్దని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్స్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సునిశిత పరీక్షా కేంద్రమైన సర్దనలో పటిష్ట పోలిసు బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఈ రోజు జరిగిన ఆంగ్ల పరీక్షకు 10,688 మంది రెగ్యులర్, 13 మంది ప్రైవేట్ విద్యార్థి పరీక్ష వ్రాయవలసి ఉండగా 10,677 మంది విద్యార్థులు అనగా 99.78 శాతం హాజరయ్యారని, కాగా 24 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని, అన్ని కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అన్నారు. జిల్లా స్థాయి పరిశీలకులు, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ సంచాలకుకు రాధా రెడ్డి నరసాపూర్



లోని స్ట్రోరేజి పాయింట్ ను సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తూప్రాన్ లోని గీత ఉన్నత పాఠశాలను, డీఈఓ హవేళిఘనాపూర్, ఎల్దుర్తి లోని పరీక్షా కేంద్రాలను, మెదక్ ఆర్.డి.ఓ., ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు చేగుంట, చిన్న శంకరంపేట్, టేక్మాల్, పాపన్నపేట లోని వివిధ పరీక్షా కేంద్రాలను పరిశీలించారని ఎక్కడ ఏ విద్యార్థి డిబార్ కాలేదని, అంతా ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రాధ కిషన్, మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, తహశీల్దార్ నవీన్, ఎంపిడిఓ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ అధికారులపై ఎమ్మెల్సీ ఆగ్రహం

- రూ.పది లక్షలతో సీసీరోడ్ల నిర్మాణం
- బూరుగుపల్లి పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి

**నవ తెలంగాణ హవేలీ ఘనపూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ వలన ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మిషన్ భగీరథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని సర్దన గ్రామంలో 10 లక్షల వ్యయంతో సిసి రోడ్లను ప్రారంభించారు. సర్దన గ్రామంలో ఉన్న ఇరిగేషన్ కెనాల్ వలన వర్షాకాలంలో కొన్ని ఇండ్లకు వెళ్లడానికి దారి ఇబ్బందిగా ఉన్నదని పలువురు గ్రామస్తులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను సత్వరంగా పరిష్కరించాలని సూచించారు. గ్రామంలోని కురుమ కుల సంఘ భవన్ నిర్మాణానికి అవసరమైన ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయం, పెద్దమ్మ గుడిని సందర్శించి దర్శనం చేసుకున్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ముదిరాజ్ సంఘం కు సంబంధించిన పెద్దమ్మ గుడి అభివృద్ధి పనులు, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి సహకరిస్తానని ముదిరాజ్ కుల సంఘ నాయకులకు ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఓ వృద్ధుడు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా వారికి అవసరమైన చికిత్సను నిమ్స్ ఆస్పత్రిలో ఇప్పిస్తానని వారికి తెలిపారు. రంజిత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కలిసిన ఇందిరా నగర్ కాలనీ వాసులు కాలనీ అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ విన్నవించగా సానుకూలంగా స్పందించారు. గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా ఎమ్మెల్సీని ఆహ్వానించారు. సర్దన గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు, అన్ని కుల సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులు కలిసి సర్దన- మాల్తుమ్మెద గ్రామాల మధ్య మంజీరా నదిపై బ్రిడ్జిని ఏర్పాటు చేసి రవాణా



సదుపాయాన్ని సదుపాయాన్ని కల్పించాల్సిందిగా ఎమ్మెల్సీ కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఈ సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జ్ మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఊరు పల్లి గ్రామంలో బూరుగుపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పెద్దమ్మ తల్లి కళ్యాణ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాటు ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, మెదక్ మాజీ జెడ్పిటిసి కిషన్ గౌడ్, ఎంపిటిసి అర్చన శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సుభాష్, ఉప సర్పంచ్ రామచంద్రరావు, పిఏసిఎస్ డైరెక్టర్ సత్య వర్ధన్ రావు, విట్టల్ రావు, హవేలి ఘనపూర్ మండల సర్పంచులు దేవా గౌడ్, మహిపాల్ల్ రెడ్డి, మన్నె లక్ష్మీనారాయణ, యామి రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు శీను నాయక్, వినోద్, నోముల శ్రీకాంత్, సాయ గౌడ్, మద్దెల భాస్కర్, సాప ప్రశాంత్ లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బూరుగుపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

- స్పీడ్ బ్రేకులు వేయకనే తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని స్వస్తిక్ కాంట్రాక్టర్

**నవతెలంగాణ జోగిపేట**

జోగిపేట పట్టణంలోని ఫైర్ స్టేషన్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జోగిపేట పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు షేరు భాయ్ కుమారుడు ఫయాజ్ అలీ (14) తన పల్సర్ బైక్ పై అందోలు మీదుగా జోగిపేటకు వస్తున్నాడు. ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న డివైడర్ కు ఢీకొట్టాడు. దీంతో బైక్ పై ఉన్న అతడు డివైడర్ కు బలంగా తలకు గాయం కలగడంతో వెంటనే అతన్ని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి విషమంతో సంగారెడ్డికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. నేషనల్ హైవే స్వస్తిక్ కాంట్రాక్టర్ ఫైర్ స్టేషన్ వద్ద స్పీడ్ బ్రేకులు వేయకపోవడంతోనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పట్టణవాసులు తెలిపారు. వాహనాలు స్పీడ్ గా రావడంతో అటువైపు ఉన్న కాలనీ ప్రజలు రోడ్డుమీదికి రావాలంటే భయపడుతున్నారు. రోడ్డు వేసే సమయంలో స్పీడ్ బ్రేకులు వేస్తామన్నా కాంట్రాక్టర్ ఇప్పటికీ పట్టించుకోలేదు. స్వస్తిక్ కంపెనీకి చెందిన అధికారి రమేష్ బాబుకు పలుమార్లు చెప్పిన ఆయన కూడా పట్టించుకోలేదు. తక్షణమే స్పీడ్ బ్రేకులు వేయాలని పట్టణవాసులు కోరారు.



## బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిపై పోలీసుల దాడి

- తమ గ్రామ రోడ్డు సమస్యను మంత్రిగారికి విన్నవించేందుకు పోలీసుల నిరాకరణ

**నవతెలంగాణ - ఝరాసంగం**



మండలంలోని ఎల్గోయి గ్రామంలో గురువారం 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి మంత్రి హరీష్ రావు రావడంతో చుట్టుపక్కల గ్రామాల టీఆర్ఎస్ నాయకులు సైతం సమావేశానికి హాజరయ్యారు. కొంతకాలంగా వర్షాలకు పూర్తిగా అల్గో ల్ నుండి పొట్టిపల్లి గ్రామం వరకు రోడ్డు చిదిరమైపోయిందని మంత్రి హరీశ్‌రావుకు మండలంలోని పొట్టి పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు విష్ణు వినతిపత్రం అందించేందుకు సభ ముందుకు వెళ్లారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి సభ వెనుక భాగంలోకి తీసుకెళ్లి తనను కొట్టారని ఆయన వాపోయారు. గ్రామ సమస్యలను ప్రభుత్వానికి చెప్పుకోకపోతే ఇంకెవరికి చెప్పాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎల్గోయి గ్రామానికి చెందిన రైతులు గ్రామంలో మిగిలిన 500 పైచిలుకు ఎకరాలను నిమ్జ్ ప్రాజెక్టు కింద తీసుకోవద్దంటూ మంత్రి గారికి దరఖాస్తు ఇద్దామన్న కూడా పోలీసులు వారి వద్ద నుండి భూములకు సంబంధించిన దరఖాస్తులను తీసేసుకున్నారు అని రైతులు వాపోయారు. దీంతో అక్కడే ఉన్న బిఆర్ఎస్ నాయకులు స్పందించకపోవడంతో ఆ పార్టీ నాయకుల్లోనే ఆవిరవేశం తట్టలు తెంచుకుంది.

## ఫరీదొద్దీన్ కుటుంబానికి బీఆర్ఎస్ అండ

**నవ తెలంగాణ జహీరాబాద్**



రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు మహమ్మద్ తనివి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అంగరంగ వైభవంగా నిర్వహించారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం భాగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఫరీదొద్దీన్ లేకుండా ఇస్తారు విందులో పాల్గొనడం బాధగా ఉందన్నారు. శాసనసభ్యులు, ఎంపీ బీబీ పాటిల్, అందోల్ ఎమ్మెల్యే కాంతి కిరణ్, కర్ణాటక రాష్ట్రం బీదర్ ఎమ్మెల్యే బండప్ప, మైనార్టీ కమిషన్ చైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బియ్యం ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, నాయకులు బి సతీష్, జాంగిర్, అబ్దుల్లా, మోతిరామ్, రాములు నేత, యూనివర్స్, మహమ్మద్ మోయిస్, కుతుబుద్దీన్, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ బాసిత్, మహమ్మద్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**నవతెలంగాణ - పటాన్ చెరు**



జిహెచ్ఎంసి పరిధిలోని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పాత మార్కెట్ సమీపంలో 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఐదు కోట్ల రూపాయలతో ప్రతి కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో పటాన్ చెరు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భర్త మీడియా సమావేశాన్ని అడ్డుకున్న భార్య

- భార్యను చూసి పారిపోయిన బీజేపీ నాయకుడు

**నవతెలంగాణ-మద్దూరు**



మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన బద్దిపడగ శ్రీనివాసరెడ్డి ఆర్మీ మాజీ సైనికుడు. బీజేపీ సైనిక దళ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. బద్దిపడగ శ్రీనివాసరెడ్డి తన భార్య బద్దిపడగ అంజలిని అదనపు కట్నం కోసం చిత్రహింసలు గురి చేస్తున్నాడని, కొడుకు పుట్టాక తనను వదిలించుకోవాలని చూస్తున్నాడని ఆరోపిస్తూ ఆమె బుధవారం నుంచి భర్త ఇంటి ముందు ధర్నా చేస్తున్నారు. బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతుండగా ఆయన భార్య అంజలి అక్కడికి వచ్చి తనకు, తన కొడుకుకు న్యాయం చేయాలని కోరారు. తనకు న్యాయం చేయకుండా మీడియా సమావేశాలు ఏంటని శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. భార్య రావడాన్ని చూసి బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం బాధితురాలు మాట్లాడుతూ తనకు, తన కుమారుడికి తన భర్త న్యాయం చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. తనకు న్యాయం చేసే వరకు ఇంటి ముందే ధర్నా చేస్తానని ఆమె తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ నేతలపై ఎన్ని కేసులు పెట్టినా ఉద్యమం ఆగదు



**నవ తెలంగాణ - సిద్దిపేట**

యూత్ కాంగ్రెస్ నేతల పై ఎన్ని కేసులు పెట్టిన ఉద్యమం ఆగదని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపి కృష్ణ అన్నారు. సిద్దిపేటలో కె సి ఆర్, బండి సంజయ్ దిష్టిబొమ్మలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువతను అయోమయానికి గురి చేస్తున్నారని వెంటనే సిట్ తో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాహబ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శివ, అసెంబ్లీ కార్యదర్శి వంశీ, యన్ యస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్, అసెంబ్లీ కార్యదర్శి సాయి ప్రతాప్, రాజు, శివ, సలీమ్, పొన్నాల మహేందర్, జవీద్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగాలకు 9లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**నవ తెలంగాణ-దుబ్బాక**

పాస్ పోర్టు కలిగి ఉండి విదేశాల్లో ఉద్యోగం చేసేందుకు ఆసక్తి కలిగిన పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 9వ తేదిలోగా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమపూర్తి వివరాలను అందులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకట రమణ తెలిపారు. దేశంలోనే ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటైన లామ్రిన్ టెక్ స్కిల్ యూనివర్సిటీ (ఎల్ టి ఎస్ యు) సహకారంతో ఎమ్ ఎస్ డిఈ,ఎన్ఎస్ డిసి మార్గదర్శకంలో దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకుగాను దశల వారీగా "అంతర్జాతీయ కౌశల్ మహోత్సవ్" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్, టూరిజం, రిటైల్, హాస్పిటల్, ఫెసిలిటీ మేనేజ్మెంట్, కన్స్ట్రక్షన్, ఫుడ్ అండ్ బేవరేజ్,అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్, మెరైన్,ఆటోమేషన్,లాజిస్టిక్స్,ప్రొడక్షన్ వంటి రంగాల్లో అమెరికా, కెనడా, యూకే, యూరప్, జపాన్, ఆస్ట్రేలియా వంటి పలు దేశాలకు చెందిన అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగాల్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత ఈ నెల 9వ తేదిలోగా క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.



## గుండెపోటుపై అవగాహన



**నవతెలంగాణ మెదక్‌డెస్క్**

గుండెపోటు నివారణపై తాలెల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ సత్యనారాయణ పలు సూచనలు చేశారు. గురువారం వట్పల్లి రైతు వేదిక భవనంలో గుండెపోటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య వైద్య ఆధ్వర్యంలో ఒక్కరోజు%షశీతీఎఱశీ.జూబశ్రీఎశీఖుతీఎ% కార్డియో పుల్ మోనారి%తీవంబంష్త్రిఱశీఅ% శిక్షణను డాక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. చాతిలో నొప్పి వచ్చినప్పుడు గాలి పీల్చినప్పుడు ఎప్పుడు వదలాలి ఎప్పుడు పిల్చుకోవాలి నొప్పిని అరికట్టేందుకు నా జాగ్రత్త కు ఎలాంటి చర్యలు తీసుకోవాలో నేర్పడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంపీపీ పత్రి క్రిష్ణ వేణి నర్సింలు. వైద్య సిబ్బంది.ఐ సి డి స్ సూపర్ వైజర్ లు. సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు పోలీస్ శాఖ ఆశ వర్కర్లు బి ర్ స్ నాయకులు శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## దాదిగూడలో రూ.3 లక్షలతో ఎమ్మెల్యే జీఎంఆర్ బోరు ఏర్పాటు

**నవతెలంగాణ-జిన్నారం**



జిన్నారం మండలం దాదిగూడెం గ్రామంలో నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దృష్టికి ఊట్ల, దాని గూడెం నాయకులు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన పటాన్చెరు ఎమ్మెల్యే జీఎంఆర్ మూడు లక్షల రూపాయల తన సొంత నిధులతో బోర్ వెల్ పంపు సెట్‌ను ఏర్పాటు చేయించారని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్,సర్పంచ్ కొరివి ఆంజనేయులు ,మాజీ సర్పంచ్ జింకల శివరాజ్ స్థానిక ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**నవతెలంగాణ ఝరాసంగం**

మండలంలోని ఎల్గోయి గ్రామంలో సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు శుక్రవారం తన ఇంటి వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుజాత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఎంపీటీసీ విజయేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజయ్య స్వామి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీజ్, ఎస్.కె ఆఫీ జ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత కంటి వెలుగు ప్రారంభం



**నవతెలంగాణ-హత్నూర**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండు విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని పన్యాల గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు వావిలాల నర్సింలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్వేతా బుచ్చిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ యాదగిరి, బి ఆర్ ఎస్ యువత మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి కిషోర్, డాక్టర్ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వార్డు మెంబర్ వీరేశం బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, రామా గౌడ్, నారాయణరెడ్డి, సంగమేశ్, రాజు, రాజిరెడ్డి, రామస్వామి, బ్రహ్మ, అంజనేయులు పాల్గొన్నారు.

## రామ మందిర నిర్మాణానికి విరాళం

**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్, శంకరంపేట మాజీ ఎంపీపీ విగ్రాం రామ గౌడ్, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. కొండాపూర్‌లో నిర్మిస్తున్న రామ మందిర నిర్మాణానికి సంగ్రామ్ మహరాజ్ చేతుల మీదుగా విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ చైర్మన్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ రూ.1.25 లక్షల విరాళం అందించారు. కార్యక్రమంలో కృష్ణ మూర్తి వెంక గౌడ్. అంజ గౌడ్. కూర్మం ప్రశాంత్. విఠల్ గోండ. పొట్టి ప్రవీణ్ కుమార్. ర్యకల్ అంజన్న . నరేష్ గౌడ్ చింటు. మరియు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు

## దత్తగిరి స్వామిని దర్శించుకున్న సంజీవరెడ్డి



**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

నారాయణఖేడ్ మహారాష్ట్రలోని ఘంన్గాపూర్ దత్త మందిరంలో శ్రీ దత్తగిరి స్వామిని గురువారం డా పట్లోల సంజీవ రెడ్డి, పొన్నం ప్రభాకర్ దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో శంకర్ సెట్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్, జ్ఞానేశ్వర్ పాటిల్, రైతు సాధన సమితి అధ్యక్షులు .శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మకు విరాళం



**నవతెలంగాణ-జిన్నారం**

మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ తుజాల్పూర్ గ్రామంలోని నల్ల పోచమ్మ దేవాలయ నిర్మాణానికి జిన్నారం మండలం సీనియర్ బీఆర్ఎస్ నేత,పులి గిల్ల ఫౌండేషన్ అధినేత, గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశంచారి గురువారం రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఆలయ నిర్మాణానికి సహాయం అందించిన ప్రకాశం చారి కి ఆలయ కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేశంతో పాటుగా పలువురు తుజాల్పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలయ భూముల్లో ఈద్గా వద్దు



**నవతెలంగాణ-జిన్నారం**

జిన్నారం మండల పరిధిలోని సోలక్ పల్లి గ్రామంలో అనంత పద్మనాభ స్వామి సర్వేనెంబర్ 774 భూమిలో అక్రమంగా ఈద్గా నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారని, వాటిని వెంటనే నిలిపి వేయాలని కోరుతూ బీజేపీ శ్రేణులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోలక్‌పల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు జగన్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డితో కలిసి జిన్నారం తాసిల్దార్ దశరథ్ సింగ్ రాథోడ్ కు గురువారం ఓ వినతిపత్రం అందజేశార. గతంలో గ్రామంలో ముస్లింలకు కేటాయించిన పీర్లగుట్ట వద్ద ఈద్గా నిర్మించుకుంటే తమకు అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు దోమడుగు రమేష్ ,పుడూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన కోసం అలుపెరగని పోరాటం చేసిన బీటీ రణదీవే

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్
- ఈనెల 13న సీఐటీయూ ఆధ్వర్యంలో 10 కే రన్



**నవతెలంగాణ - పటాన్ చెరు**

సమసమాజ స్థాపన కోసం బీటీ రణదీవే అలుపెరగని పోరాటం చేశారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బి టి రణదివే 33 వర్ధంతిని సీఐటీయూ పటాన్ చెరు ఏరియా కమిటీ,వి వో ఏ ల యూనియన్ కమిటీ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ బి టి రణదేవే భారత దేశం లో కార్మిక వర్గ సమస్యలపై ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతులు, వర్ధంతులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలు, కార్మికుల సమస్యలు ఎలా పరిష్కరించాలనే దానిపై అనేక పుస్తకాలు రాశారని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, భావి తరాల కోసం ఎనలేని కృషి చేశారన్నారు. తనకు సంతానం కలగకుండా ఆపరేషన్ చేయించుకొని, నిస్వార్థంగా సమ సమాజ స్థాపనకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. సామాజిక ఉద్యమాలపై జరుగుతున్న దాడులకు వ్యతి రేఖంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 10,11,12 తేదీలలో సామాజిక ఉద్యమ నిధి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. 13 న 10కేరన్ కార్యక్రమం చేయాలని అన్నారు. ప్రస్తుతం ప్రజా స్వామ్యం పై దాడి జరుగుతుందని వాపోయారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అనంత రావు, బంగారాజు,శ్రీనివాస్, వి వో ఏ యూనియన్ నాయకురాలు సంతోష, సరిత, మంజుల పాల్గొన్నారు.

**నవతెలంగాణ - పటాన్ చెరు**



భారత కార్మికోద్యమ దిక్సూచి కామ్రెడ్ బీటీ రణదివె అని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.మనోహర్ పేర్కొన్నారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో శాండ్విక్ పరిశ్రమవద్ద శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కామ్రెడ్ బీటీ రణదివె 32 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శాండ్విక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.మనోహర్ బి.టి. రణదివె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ 1904లో బొంబాయిలో జన్మించిన రణదివె 1990 ఏప్రిల్ 6న మరణించేవరకూ ఆయన జీవితం మొత్తం ట్రేడ్ యూనియన్ ఉద్యమమే ఊపిరిగా సాగిందన్నారు. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొంటూ భారత కార్మికోద్యమ నిర్మాణానికి ఎనలేని సేవలందించారన్నారు. అనేకసార్లు జైలు జీవితం గడపాల్సి వచ్చిందని, మొట్టమొదటి అఖిల భారత ట్రేడ్ యూనియన్ జాతీయ నాయకుడిగాను తదనంతర కాలంలో 1970 లో సిఐటియు ఏర్పడిన నాటినుండి 1990 వరకు సిఐటియు అధ్యక్షులుగా ఎనలేని సేవలందించారని అన్నారు. కార్మికుల ప్రయోజనాలే తప్ప వ్యక్తిగత జీవితం పట్ల ఆశక్తిలేని నిస్వార్థ కార్మికనేత రణదివే. తన తండ్రి అంత్యక్రియలకు కూడా వెళ్లకుండా కార్మిక పోరాటంలో ఉన్నతీరు కార్మికవర్గానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనమ న్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను నిస్సిగ్గుగా పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చివేస్తున్న నేటి పాలకుల విధానాలపై పోరాడడమే కా?? బి.టి. రణదివె కి మనము అందించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు హెచ్. వెంకట్రావు, వి. సదాశివ రెడ్డి, ఎస్. త్రిలోచన్ కుమార్, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం మంత్రి హరీష్ రావు

**నవతెలంగాణ జహీరాబాద్**

మహిళల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని పివిఆర్ కళ్యాణ మండపంలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒక జహీరాబాద్ నియోజకవర్గంలోనే ఇప్పటివరకు 129 మంది లబ్ధిదారులకు ఒక్క వంద 22 కోట్ల రూపాయల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలన్నింటిని మహిళల పేర్లే మంజూరు చేస్తున్నారని అన్నారు త్వరలోనే గృహలక్ష్మి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ఆరోగ్య లక్ష్మి పౌష్టిక లక్ష్మి లాంటి అనేక పథకాలను తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈనెల 16న న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు గర్భవతి మహిళలకు ఆరోగ్యం కోసం కావలసినటువంటి పౌష్టిక విలువలు కూడినటువంటి ఆహార పదార్థాలను ఆ కిట్టు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఎంపీ బీబీ పార్టీలు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి కార్యక్రమాలను కేసీఆర్ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గంపై మంత్రి హరీష్ రావు అండదండలతో అన్ని సంక్షేమ పథకాలను ఎక్కువ మొత్తంలో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు ఇకముందు కూడా ఈ విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు ఎవరైతే లబ్దిదారులు ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్నారో వారు తమ ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై ఎల్లవేళలా నిశ్చయతులుగా ఉండాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ,జిల్లా కలెక్టర్ శరత్ ,జెడ్పీ చైర్మన్ మంజూ శ్రీ జైపాల్ రెడ్డి, ఆర్డీవో రమేష్ బాబు, తాసిల్దార్ స్వామి , జడ్పిటిసి స్వప్న భాస్కర్, ఎంపీపీ అంజమ్మ , బాబి, లతోపాటు వివిధ మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



# డీఈఎస్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

**నవతెలంగాణ - పటాన్‌చెరు**

పరిశ్రమ-విద్యాసంస్థల సమన్వయంలో భాగంగా గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ బీఎస్సీ స్టాటిస్టిక్స్, డేటా సెర్చ్ విద్యార్థులు గురువారం ఖైరతాబాద్ (హైదరాబాద్ )లోని డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ (డీఈఎస్)ను సందర్శించారు. గణితశాస్త్ర విభాగం ప్రొఫెసర్ బి.ఎం. నాయుడు మార్గదర్శనంలో, డాక్టర్ శివారెడ్డి శేరి, డాక్టర్ పి.నరసింహ స్వామిల సమన్వయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.డీఈఎస్ - డైరెక్టర్ జి. దయానందం గీతం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, తను సంస్థ ప్రభుత్వానికి అందిస్తున్న సేవలను వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అనేక రంగాలలో మార్గనిర్దేశనం చేయడానికి, వారి అవసరాలు తీర్చడానికి క్రమబద్ధమైన విషయ సేకరణ, సంకలనం, విశ్లేషణ చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ అవసరాలను బట్టి డైరెక్టరేట్ తాత్కాలిక అధ్యయనాలను నిర్వహిస్తోందన్నారు. వీటితో పాటు జనాభా వివరాలు, ఆరోగ్యం, వర్షపాతం, పశుసంవర్ధక సేవలు, రాష్ట్ర ఆదాయం, పరిశ్రమలు, విద్యుత్ వినియోగం, రవాణా, బ్యాంకులు, విద్య ప్రజా పంపిణీ వంటి పలు సేవలను కూడా డీఈఎస్ అందిస్తున్నట్టు డై రెక్టర్ వివరించారు.విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రణాళికాభివృద్ధి సంస్థ (టీఎస్డీపీఎస్) ఈవో వి. రామకృష్ణ నాగరాజు, డీఈఎస్ డీఎస్ఓ భారతి, టార్క్ ఏడీజీ జి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు గీతం విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు.



# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు













- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**నవతెలంగాణ - పటాన్ చెరు**

హనుమ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పారిశ్రామిక వాడలో గురువారం హనుమ జయంతి వేడుకలు భక్తుల కోలహాల పద్య ఘనంగా జరిగాయి. పట్టణంలోని వివిధ దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విజయోత్సవ ర్యాలీలలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ ర్యాలీ, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, గాయత్రి పాండు, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రుద్రారం గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపిటిసి రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గురువారం హన్‌మాన్ జయంతి శోభయాత్ర కన్నుల పండుగగా నిర్వహించారు. వందల సంఖ్యలో హన్‌మాన్ భక్తులు తరలివచ్చి పెద్ద ఎత్తున జై శ్రీరామ్.. జైజై శ్రీరామ్ నినాదాలతో శోభయాత్ర ప్రారంభించారు. పాత హనుమాన్ ఆలయం నుంచి ప్రధాన వీధులలో భారీగా శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. శోభాయాత్ర సందర్భంగా కాషాయ జెండాలు, డీజే సౌండ్లతో బొల్లారం పట్టణం దద్దరిల్లింది. చిన్నలు, పెద్దలు, యువకులు యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో బీ.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మరియు బొల్లారం ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో యువకులు హన్‌మాన్‌జీకి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. హనుమాన్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రతి ఏటా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వాసులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత నాయకులు, ప్రముఖులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

ఖేడ్ మండలం కొండాపూర్ గ్రామ తండా పంచాయతీలో గల హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సురేష్‌షెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగ్రామం మహరాజ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శివరావు షేట్కర్ మనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ పటేల్,బీఎస్ విర శెట్టి,మాజీ ఉపసర్పంచ్ భూమయ్య,విద్య సాగర్,శివ పటేల్ ఇతరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-జిన్నారం**

మండల కేంద్రమైన జిన్నారంలో గురువారం బజరంగ్‌బలి జయంతి ర్యాలీని గురువారం శోభాయమానంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బజరంగబలి కి , ప్రత్యేక పూజల తో అభిషేకోత్సవాలు నిర్వహించారు. తదనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై జిన్నారంవీధుల గుండా,పెద్దమ్మ గూడెం మీదుగా కొనసాగిన శోభాయాత్రలో యువత ఉత్సాహంతో, కాషాయ జెండాలతో ర్యాలీ లో ముందుకు సాగుతూ జైశ్రీరామ,జై హనుమాన్ అనే నినాదాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వి. ఆనంద్,నాయకులు వెంకటేష్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి, బ్రహ్మేందర్, జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**నవతెలంగాణ-అమీన్ పూర్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో వీర హనుమాన్ జయంతి, విజయోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి వివిధ హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ద్వి చక్రాల వాహనాల ర్యాలీనీ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలా మీదుగా వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

ఖేడ్ మండలం కొండాపూర్ గ్రామ తండా పంచాయతీ కొండాపూర్ హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా పట్లోల సంజీవ రెడ్డి అనుపమ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని సంగ్రామ్ మహారాజ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో శంకర్ సెట్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్, వినోద్ పటేల్ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు, శ్రీకాంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్ రైతు సాధన సమితి అధ్యక్షులు, రాంచేందర్, విద్య సాగర్ మాజీ ఎంపీటీసీ లు, భూమయ్య మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు



**నవతెలంగాణ -సదాశివపేట**

స్థానిక సదాశివపేట పట్టణంలో, పురాతన ప్రభుత్వ ఆసుపత్రిని బస్తీ దవాఖానగా అన్ని హంగులతో తీర్చిదిద్దారు. కార్యక్రమాన్ని మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ దవాఖానవల్ల దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రాథమిక చికిత్స కొరకు చాలా ఉపయోగపడుతుంద న్నారు. బస్తీ దవాఖాన అనే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రజల యోగక్షేమాల కొరకు, ప్రజలు ఆరోగ్యంగా కొరకు ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్ , డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, తెలంగాణ హెల్త్ డిపార్ట్మెంట్ కమిషనర్ శ్వేతా మహంతి, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిల్ల మల్లన్న, మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పట్టణ యువత అధ్యక్షుడు బిట్ల ప్రేమ్ కుమార్, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంలోనే కురుమలు అభివృద్ధి



**నవతెలంగాణ-మునిపల్లి**

తెలంగాణ ప్రభుత్వంలోనే కురుమలు అభివృద్ధి చెందుతున్నారని జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్, ఎంపీపీ శైలజ శివశంకర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణీపై బుధవారం మునిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో గొర్రెల పంపిణీకి సీఎంకేసీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. కురుమలకు గొర్రెల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గొర్రెల పంపిణీ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంజనీ దేవి, ఎంపీఓ అండాలమ్మ పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్? కుమార్?, కురుమ సంఘం మండల అధ్యక్షుడు తాటిపల్లి మల్లేశం, అందోల్ నియోజకవర్గ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి శంకరయ్య, మునిపల్లి మండల కురుమ సంఘం యూత్ జనరల్ సెక్రెటరీ గార్లపల్లి మల్లేశం, ఆయా గ్రామాల గొర్రె కాపరుల సహకార సంఘం అధ్యక్షులు, కురుమ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రైమరీ విద్యార్థుల అచీవ్మెంట్ అవార్డు వేడుకలు



**నవతెలంగాణ-సంగారెడ్డి**

సంగారెడ్డిలో గల శాంతి నగర్, సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ప్రైమరీ విద్యార్థులకు అచీవ్మెంట్ అవార్డు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సెయింట్ ఆంథోనీస్ పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ.జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ్ కుమార్ రెడ్డి, చదువుల తల్లియైన సరస్వతీ మాత చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేశారు. పటాన్ని పూలమాలలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి విద్యార్థి తమదైన ప్రతిభను కలిగి ఉండి మంచి విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకోవాలని సర్టిఫికెట్లను ఇచ్చి ప్రోత్సహించారు. అకాడమిక్ మరియు స్పోర్ట్స్ ఇతర రంగాలలో మెరుగైన ప్రదర్శన చూపిన విద్యార్థినీ , విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు , తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు విధేయులై ఉండాలని ,అప్పుడు జీవితం లో ఉన్నత స్థానం లో చేరుకోగలరని సూచించారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపాల్. ఈ.కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైమరీ విద్యనభ్యసిస్తున్నవారు చిన్నప్పటి నుండి తమ తల్లిదండ్రులు చెప్పినట్లు విని సత్ప్రవర్తనను అలవరుచుకోవాలని విద్యార్థులను అభినందించి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు



**నవతెలంగాణ-మర్కుక్**

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మర్కుక్ మండల కేంద్రంలో, కర్కపట్ల గ్రామంలో బింగి శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరహనుమాన్ శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులతో, కాషాయవర్ణ శోభిత నిలువెత్తు హనుమాన్ జెండాలతో నిర్వహించిన ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. మర్కుక్ హనుమాన్ దేవాలయం నుంచి పాములపర్తి రామాలయం మీదుగా ఇప్పల గూడెం, చేబర్తి, ఎర్రవల్లి మీదుగా శోభాయాత్ర సాగింది. హనుమాన్ స్వాములు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం మర్కుక్ రంగనాయక స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మర్కుక్ ఎస్ఐ హరిశ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో కార్తీక్ శర్మ, నాయకులు అంజిరెడ్డి, సాయిరెడ్డి రాంరెడ్డి, శంకర్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్,సుర్వీ వెంకటేష్ గౌడ్,సాయిరెడ్డి, కానమైన కర్ణాకర్, కె.ఎగొండ, బీజేపి మండలాధ్యక్షులు తోడూపూనూరి రమేష్, భాస్కర్ రెడ్డి, కృష్ణ, ఎ.ఎగొండ, తదితరులు పాల్గొన్నారు.



## కళాకారులపై ప్రభుత్వం చిన్న చూపు



నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ ఉద్యమంలో తమ ఆటపాటలతో ఉద్యమానికి సారదులుగా పనిచేసిన కళాకారులతో కొంతమంది కళాకారులను మాత్రమే ప్రభుత్వం గుర్తించి మిగతా వారిపై చిన్న చూపు చూస్తుందని కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయ సమీపంలో కళాకారులు విలేకరులతో మాట్లాడారు. ప్రజాయుద్ధనౌక ప్రజా గాయకుడు గద్దర్‌పై గతంలో ప్రభుత్వం కాల్పులు జరిపిన రోజును నిరసన దినంగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసిన కొంతమంది కళాకారులను మాత్రమే ప్రభుత్వం గుర్తించిందని మిగతా కళాకారులను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉద్యమంలో పనిచేసిన కళాకారులను గుర్తించి వారికి ఉపాధి కల్పించాలని, ప్రభుత్వం అందజేస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, సంక్షేమ పథకాలను అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం కన్వీనర్ పీఎం ఎల్లయ్య, కో కన్వీనర్ రమేష్, కృష్ణ, యాదగిరి, భూమయ్య ఆంజనేయులు, బాబు తదితరులు పాల్గొన్నారు

## రోహిత్‌కు మద్దతుగా నేడు బైక్ ర్యాలీ



నవతెలంగాణ-రామాయంపేట

మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ రోడ్ షో కోసం రామాయంపేట నుంచి పెద్ద ఎత్తున యువత బైక్ ర్యాలీగా వెళ్లనున్నట్టు దామరచెరువు సర్పంచ్ పడాల శివప్రసాదరావు తెలిపారు. గురువారం ఆయన టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ సాగర్‌తో కలిసి మాట్లాడారు. శుక్రవారం మెదక్‌లో మైనంపల్లి రోహిత్ రోడ్ షో పెద్ద ఎత్తున జరగనుందని తెలిపారు. ఈ రోడ్ షోకు రామాయంపేట నుంచి సుమారుగా 200లకు పైగా బైకుల ద్వారా యువతతో ర్యాలీగా వెళ్లనున్నామన్నారు. యువ నాయకుడు, మెదక్ నియోజకవర్గ ఆశాదీపం మైనంపల్లి రోహిత్ కు మద్దతుగా యువత బైక్ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. కాగా గత వారం క్రితం రామాయంపేట నుంచి మైనంపల్లి రోహిత్‌కు మద్దతుగా సుమారు 1000 మంది యువకులు రామాయంపేట నుంచి తరలివెళ్లి మైనపల్లి రోహిత్‌ను కలిసి ఆయనకు మద్దతు తెలిపారు.

## వీర హనుమాన్ విజయ యాత్ర



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలో వీర హనుమాన్ విజయోత్సవ బైక్ ర్యాలీ గురువారం భవాని మందిర్ నుంచి వేలాది బైకుల ద్వారా కాషాయ ధ్వజాలు పట్టుకొని పురవీధుల గుండా శ్రీరామ నామ స్మరణతో జై హనుమాన్, జై జై హనుమాన్ అంటూ యువత పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ యాత్ర సాగింది. వి హెచ్ పీ, భజరంగ్ దళ్ హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు. భవాని మందిరం వద్ద ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచార సత్యం జి కాషాయ జెండా ఊపి ర్యాలీని భాజపా అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్‌పాండే కాషాయ జెండాతో కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి రాజు, కౌన్సిలర్ మందుల నాగరాజు, కొసిని వాసు, దోమల విజయకుమార్, ద్వారకా రవి, వెంకట్ రెడ్డి, బిక్షపతి విష్ణువర్ధన్, కల్వకుంట శేఖర్ టీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, నర్సింలు, గౌతమ్ రెడ్డి అశ్వంత్, శివంగుల నాగరాజు, నరేస్, పోచారం రాములు, పాపయ్య పాల్గొన్నారు.

## నిరంతర పోరాటయోధుడు బీటీ రణదీవే



నవతెలంగాణ-మెదక్ టౌన్

బీటీ రణదీవే ఒక గొప్ప సిద్ధాంతవేత్త, ఆలోచనాపరుడు మేధావి, రచయిత, పోరాటయోధుడు, మార్క్సిజం, లెనినిజంకు అంకితమైన వ్యక్తి అని సీఐటీయు జిల్లా కార్యదర్శి బసవరాజ్ కొనియాడారు. బీటీ రణదీవే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బసవరాజ్ మాట్లాడుతూ బీటీఆర్ పూర్తి పేరు బాలచంద్ర త్రయాంబక్ రణదివ్ అని తెలిపారు. 1904లో బొంబాయిలోని దాదర్‌లో జన్మించిన రణదీవ్ జీవితం ట్రేడ్ యూనియన్ ఉద్యమమే ఊపిరిగా సాగిందన్నారు. బొంబాయి కార్మిక వర్గాన్ని వీధి పోరాటాల్లో నిలపడంలో బిటిఆర్ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర్యానంతర కాలంలో బిటిఆర్ ట్రేడ్ యూనియన్ ఐక్యత కోసం పరితపించారన్నారు. దాదాపు మరణశయ్యపై ఉండి కూడా ఉద్యమం కోసం పరితపించిన మనిషి బి.టి.రణదివ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, అజయ్, ఆగమయ్య గీతా, ఎల్లయ్య లక్ష్మి సుజత, పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

ఎమ్మెల్సీ యాదవరెడ్డి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మానసికోల్లాసంతో పాటు దేహదారుఢ్యం పెరుగుతుందని యువత క్రీడలపై దృష్టి సారించాలని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి సూచించారు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గురువారం క్రీడా ప్రాంగణాన్ని అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో ఆటలాడుతున్న యువతను వారు ప్రోత్సహించారు. అనంతరం యువతలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ గ్రామాలలోనే కాకుండా మున్సిపల్ పరిధిలలో ప్రతి వార్డుకు ఒక క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. క్రీడా ప్రాంగణాలను ప్రతి ఒక్క యువత సద్వినియోగం చేసుకుని క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, కమీషనర్ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీశైలంగౌడ్, నాయకులు దుర్గారెడ్డి, జమాల్‌పూర్ నర్సోజి, పల్లెర్ల రవిందర్‌గుప్త, సత్తార్, సర్గల శ్రీనివాస్, బొంది వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యలు కేసీఆర్ పాపమే

వ్యవసాయ రంగంపై అవగాహన లేని ప్రభుత్వం
పీసీసీ సభ్యులు మ్యాడం బాలకృష్ణ, సుప్రభాత్ రావు



నవతెలంగాణ -పాపన్నపేట

రైతు ఆత్మహత్యలపై కాంగ్రెస్ నేతలు పల్లెబాట పట్టారు. పాపన్నపేట మండలం అర్కెల గ్రామానికి చెందిన రైతు బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై కాంగ్రెస్ నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం రైతు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని పాపన్నపేట తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు లేనేలేవని చెప్పిన ముఖ్యమంత్రి ఒకసారి అర్కెల వచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యవసాయ రంగంపై అవగాహన లేకుండా పనిచేయడం వలన రైతుల సమస్యలు పెరిగిపోయాయని మండిపడ్డారు. రైతు బంధు పథకం ఆత్మహత్యల నివారణకు పరిష్కారం కాదన్నారు. సమగ్రమైన వ్యవసాయ విధానం లేకపోవడం వలన వ్యవసాయం గాడి తప్పిందన్నారు. రైతు ఆత్మహత్యలపై జిల్లా స్థాయి కమిటీలు పనిచేయడం, ఫలితంగా బాధ్యత కుటుంబాలకు నష్టపరిహారం కూడా దక్కడం లేదన్నారు. అరికెల రైతుకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఐదు లక్షల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భీమా ఇస్తే సరిపోదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు ఆత్మహత్యల నివారణ పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు వినోద అమృతరావు, విక్కీ, డీలర్ శ్రీనివాస్, తమ్మాయిపల్లి రాజశేఖర్ రెడ్డి, మల్లేశం, ప్రవీణ్, జాకార్య, మెదక్, రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ హాఫీజ్ మొల్సాబ్, రమేష్ రెడ్డి, పీ ఏ సీస్ మాజీ చెర్మన్ ఫైర్ బ్రాండ్ ఆవుల గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ గొండ స్వామి, నార్సింగ్ మండలము అధ్యక్షులు గోవర్ధన్ రామాయంపేట పట్టణ కార్యదర్శి అల్లాడి వెంకటేష్, రామచంద్రం షేక్ సల్మాన్ నవీన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటను సందర్శించిన జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-వెల్దుర్తి

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గురువారం మాసాయిపేట మండలాన్ని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సందర్శించి పరిశీలించారు. సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో మాసాయిపేటలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం కేటాయించిన భవనాన్ని పరిశీలించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం మాసాయిపేటలో కనీసం పోలీస్ ఔ ట్ పోస్టును ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఎస్పీని కోరారు. గ్రామపంచాయతీ తరుపున వినతి పత్రం సమర్పించినట్లయితే పై అధికారులకు పంపించి పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పి ప్రియదర్శిని అన్నారు. ఈమె వెంట తూప్రాన్ డీఎస్పి యాదగిరి రెడ్డి, రామాయంపేట, తూప్రాన్ సిఐలు శ్రీధర్ , వెంకటేశ్వర్లు, స్థానిక ఉప సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి ఉన్నారు.

## నంద గోకుల్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట్ మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ బాల్ నార్సవ్వ సీసీ రోడ్డు పనులు ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్లుకి మరో రూ.10 లక్షలు బతుకమ్మ చెరువు కట్టకు మంజూరు అయ్యాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ శ్రీనిధి, వార్డ్ మెంబర్ కొమ్మిడి రాజు, గ్రామస్థులు మల్లేశం, అంజయ్య, రాజయ్యలు పాల్గొన్నారు.

## దళిత యువ రత్న అవార్డు అందుకున్న ఉప సర్పంచ్



నవతెలంగాణ-కొల్చారం

బాబు జగ్జీవన్ రామ్116వ జయంతి సందర్భంగా కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామ ఉప సర్పంచ్ ఊశన్నగారి బాబుకు దళిత యువరత్న అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్‌లు మేడి పాపయ్య, జంగా శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో దళిత యువ రత్న అవార్డులను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## దసరా సినిమాలోని అంగన్వాడీ ఉద్యోగులను అవమానించే సీన్ తొలగించాలి



నవ తెలంగాణ-గజ్వేల్

'దసరా' సినిమాలో కీర్తి సురేష్ వెన్నెల అనే పాత్రలో ఆమె అంగన్వాడీ టీచర్‌గా నటిస్తున్న సన్నివేశంలో ఎవ్వరూ చూడకుండా ఆమె పనిచేస్తున్న చోటుకి వెళ్లి.కోడిగుడ్లు, బియ్యం వంటివి దొంగతనం చేస్తున్నట్టు చూపించారని, ఆ సన్నివేశాలు వెంటనే తొలగించాలని సీఐటీయూ, అంగన్వాడి వెల్ఫేర్ అధ్యక్షురాలు లక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ ఆ గుడ్లను తీసుకెళ్లి తమ కుటుంబ సభ్యులకు ఇచ్చినట్టు కూడా చూపించినట్లు వారు తెలిపారు. ఈ సన్నివేశాల పట్ల అంగన్వాడీ టీచర్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, వెంటనే ఆ సినిమాలోని ఆ సీన్లను తొలగించి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఐసీడీఎస్‌లో అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సేవలను గుర్తించకుండా అంగన్వాడీ టీచర్లు దొంగలు అన్నట్టు చిత్రీకరణ చేసినట్లు వారు విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా అంగన్వాడీ టీచర్లు చేస్తున్న సేవలు ఎవ్వరికీ తెలియదన్నారు. కేవలం ప్రారంభంలో రూ.150 జీతం నుంచి పనిచేయడం మొదలు పెట్టామన్నారు. ఇప్పుడు కేంద్రం మాకు ఏమీ ఇవ్వడం లేదని వారు పేర్కొన్నారు. అయినా మా సొంత డబ్బులు పెట్టుకుని అంగన్వాడీ కేంద్రాలు నడుపుతున్న సందర్భాలు చాలా చోట్ల ఉన్నారన్నారు. .మాకు జీతాలు సరిగ్గా ఇవ్వకపోవడంతో పాటు మేము అందరికీ పాలు, గుడ్లు వంటివి ఇచ్చామా లేదా అని ఫోన్లు కూడా చేస్తామని వాటిని కూడా చిత్రంలో జోడించాలన్నారు.. మేము చేస్తున్న పనులు ఫోటోలు కూడా తీసి పంపామన్నారు. దర్శకుడు అవేవి చూడకుండా మమ్మల్ని దొంగలు అన్నట్టు సినిమాలో చూపించినట్లు వారు తెలిపారు. ఆ సన్నివేశాన్ని వెంటనే తొలగించాలన్నారు . ఇప్పటికే సీఐటీయూ తరపున సెన్సార్ బోర్డు సభ్యులకు లేఖ రాయడం జరిగిందని. ఆ సన్నివేశాన్ని కనుక వెంటనే తొలగించకపోతే సినిమాను ఆడకుండా నిరసనకు దిరుగుతామని హెచ్చరించారు.

## ప్రజల సంక్షేమం కోసమే కంటి వెలుగు

సీఎం రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-హవెలిఘనాపూర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని హవేలి ఘనపూర్ మండలం మద్దులవాయి గ్రామంలో కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి కంటి వెలుగు కార్యక్రమంపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఎమ్మెల్సీ సైతం అక్కడున్న సిబ్బంది ద్వారా పరీక్ష చేయించుకున్నారు. సర్దన గ్రామంలో ఎమ్మెల్సీ నిధులతో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మదుల్వాయి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పంచాయతీ కార్యదర్శిలకు పాఠశాలలో మొక్కలు బాగా పెంచి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు హావేలి ఘనపూర్ ఎంపిపి శేరి నారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ అనురాధాకృష్ణ, సర్పంచ్ సుభాష్ ఎంపీటీసీ జ్యోతి ప్రవీణ్, డిఎంహెచ్ఓ చందు నాయక్, సర్పంచులు మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులుశ్రీను నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ రావు, ఎస్ ప్రశాంత్ కుమార్, మద్దెల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-వెల్దుర్తి

జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మాసాయిపేట మండలం పరిధిలో రామంతపూర్ తాండ ఎంపీపీ ఎస్ పాఠశాల నుంచి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం విద్యార్థులకు అందజేసిన విధంగానే ఈసారి కూడా జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అండగా ఉంటూ స్టడీ మెటీరియల్ అందజేయడం తండాలో ఉన్న పిల్లలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉదయశ్రీ శాంతి విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







నవ తెలంగాణ-మెదక్ టౌన్

జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో గోసముద్ర తీరాన వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త కాకులవరం మధుసూదనాచారి ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం నుంచి 106 లీటర్ల ఆవుపాలతో క్షీరాభిషేకం, మహా అలంకరణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములచే 108 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. స్వామిని దర్శించుకున్న వారిలో ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాలాగౌడ్, డైరెక్టర్ రాగి చక్రపాణి, కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు లింగారెడ్డి, అశోక్, సాయిరాం, రామకృష్ణ, కొండ శ్రీనివాస్, రాజు కొత్త చంద్రమోహన్, ఆది సురేందర్‌తోపాటు మెదక్ తదితర ప్రాంతాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిదిలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం స్థానిక హనుమాన్ దేవాలయంలో హనుమాన్ సేవ సమితి సభ్యులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయుని కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు తమ్మలి రమేష్, చికోటి వెంకటేశం, చేరివిరాల చంద్రశేఖర్, కుమార్, నిహాల్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట: పెద్దశంకరం పేటలోని రామాలయం, విఠలేశ్వర ఆలయం, మాణిక్ ప్రభు ఆలయం, తిరుమలపురం హనుమాన్ మందిరంతోపాటు మండల పరిధిలోని బూర్గుపల్లి సంగారెడ్డిపేట, వీరోజిపల్లి, రామోజిపల్లి, కోళపల్లి, కమలాపూర్, చీలపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో గురువారం భక్తులు హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భజరంగ్ దళ్, హిందూ సేన ఆధ్వర్యంలో రామాలయం నుంచి ఊరేగింపుగా బైక్ ర్యాలీగా వెళ్తూ జైహనుమాన్, జై శ్రీరామ్... జైజై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ పట్టణ పురవీధుల గుండా తిరిగారు. ఆయా ఆలయాల్లో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో వేకువ జాము నుంచే భక్తులు, కుటుంబసభ్యులు, అధికసంఖ్యలో హాజరై స్వామి వారికి చందనం, అభిషేకాలు, అర్చనలు, హనుమాన్ చాలీసా పఠనం నిర్వహించారు. తిర్మలాపురం ఆంజనేయస్వామి ఆలయంలో బీఆర్ఎస్ మడలాధ్యక్షుడు మురళీ పంతులు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ ఆలయ ఆవరణలో భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, ఎంపీటీసీ వీణా సుబాష్ గౌడ్, ఆర్ ఎస్ సంతోష్ .ఆలయ కమిటీ సభ్యులు కందుకూరి రవిందర్,రాగం శ్రీనివాస్, చంద్రబాబు, శ్రీను, ప్రభాకర్, సుధాకర్, గడ్డం మల్లేశం, నందు, తదితరులున్నారు.

## కాళ్లాకల్ తైబజార్ వేలం వాయిదా



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామపంచాయితీ నిర్ణయించిన ధర కంటే తక్కువగా పాట పాడడంతో తైబజార్ వేలంను వాయిదా వేస్తున్నట్టు మండల ఎంపీవో లక్ష్మీనర్సింలు పేర్కొన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామపంచాయితీ కాళ్లాకల్‌లో గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ అధ్యక్షతన కార్యదర్శి శంకర్‌గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం నిర్వహించిన తైబజార్ వేలం పాటలో రూ.9,71,250లుగా నిర్ణయించగా ఈ సంవత్సరం అదే ధరకు నిరాకరించి వేలం పాటను మొదలు పెట్టారు. వేలం పాటలో మొత్తం ఆరుగురు వ్యాపారులు పసుల దుర్గమ్మ, పురం సత్యనారాయణ, కూతురు సురేష్‌గౌడ్, కుమ్మరి కృష్ణ, ఇంద్రసేనా, నర్సింగరావ్‌లు పాల్గొన్నారు. కాగా పంచాయితీ నుంచి నిర్ణయించిన ధర రూ.9,71,250లు ఉండగా పసుల దుర్గమ్మ రూ.9,15,000లు పాడారు. దాంతో పంచాయితీ నిర్ణయించిన ధర కంటే తక్కువగా రావడంతో తిరిగి సోమవారం వేలంను నిర్వహించనున్నట్టు ఎంపీవో లక్ష్మీనర్సింలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులుగా బబ్బురి కృష్ణ




నవ తెలంగాణ-నర్సాపూర్

బీజేపీ అనుబంధ సంఘం ఎస్సీ మోర్చా నర్సాపూర్ పట్టణ అధ్యక్షులుగా బబ్బురి కృష్ణను నియమిస్తూ గురువారం బీజేపీ నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వల్దాస్ మల్లేష్ గౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులుగా నియామకమైన కృష్ణ మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణంలో బీజేపీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలరాజు. నాయకులు చంద్రయ్య ,మహేష్ జలందర్ శ్రీనివాస్ మల్లేశం ,తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-దౌల్తాబాద్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముత్యంపేట, సూరంపల్లి, లింగరాజుపల్లి గ్రామాల్లో పర్యటించి పలు కమ్యూనిటీ భవనాలకు ఎంపీ శంకుస్థాపన చేశారు. సూరంపల్లి చెరువులోకి కాళేశ్వరం నీటిని విడుదల చేయడంతో అలుగు పారుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ అక్కడకు వెళ్లి అలుగు నీటిలో పూలను వెదజల్లారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జ్యోతి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు రహీం, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శేఖర్‌రెడ్డి, సర్పంచులు నర్సింలు, రాజు, ఖేత, నాయకులు రణం శ్రీనివాస్‌గౌడ్, ఇప్ప దయాకర్, శ్రీనివాస్‌గుప్త, జనార్థన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ సేవలు అవసరం

రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలతో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్
ఓర్వలేకే బీజేపి లీకేజి కుట్రలు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలతో ప్రతి పేద ప్రజలను ఆదుకుంటున్నారని ఇలాంటి సేవా పథకాలు దేశవ్యాప్తంగా చాలా అవసరమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కాళ్లాకల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటున్నాయని, ఇలాంటి పథకాలు దేశవ్యాప్తంగా చాలా అవసరమని ప్రజలు కోరుకుంటున్నట్టు తెలిపారు. అందుకె మహారాష్ట్రలో రోజు రోజుకు బీఆర్ఎస్ పార్టీలో చేరికలు ఎక్కువవుతున్నట్టు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపి పార్టీ ఆటలాడుకుంటుందని, పదవ తరగతి పేపర్ లీకేజి బీజేపి పార్టీ చేసిన కుట్రలో భాగమేనన్నారు. ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి హెూదాలో పదవ తరగతి పరీక్షా పేపర్ లీకేజికి పాల్పడడం సిగ్గుచేటని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకోవద్దని సూచించారు. ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాదిని కల్పించాలనే లక్ష్యంతో ఉద్యోగాల నోటిపికేషన్‌లను వేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వంపై బురదచల్లాలనే దురుద్దేశ్యంతో బీజేపి లీకేజిలకు పాల్పడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌల్ట్రీ షెడ్లను పరిశీలించిన ఈడి విజయలక్ష్మి



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట్ మండలంలోని రాంపూర్ గ్రామంలో మెదక్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఈడి విజయ లక్ష్మి దళిత బంధు నిధులతో నిర్మిస్తున్న రెండు పౌల్ట్రీ షేడ్‌లను పరిశీలించారు. అందులో ఒక పౌల్ట్రీ షేడ్ నిర్మాణం పూర్తి అయ్యిందని మిగితా ఒక పౌల్ట్రీ షేడ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని లబ్ది దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజేందర్ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, దళిత బంధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ నాయకుల రాస్తారోకో

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలో గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నూతన బస్టాండ్ సమీపంలో బీజేపీ నాయకులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అని చూడకుండా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ఈ అక్రమ అరెస్ట్‌లకు బయపడేది లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం లీక్‌లు, లీక్కర్ స్కాముల పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. మహంకాళి, తీగల శ్రీనివాస్ గౌడ్, బోయిన ప్రవీణ్, శంబు శ్రీనివాస్, పర్శరాములు, రేగుల కుమార్, అనుపాటి రాజిరెడ్డి, చంద్రశేఖర్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మెదక్ టౌన్ : మెదక్ పట్టణంలోని జమ్మికుంటకు చెందిన రజియా బేగం మనుమరాలు కుమారి సనాఖనం బాసర ట్రిబుల్ ఐటీలో చదువుతూ ఇటీవల తీవ్ర అనారోగ్యం పాలై హైదరాబాద్ మాదాపూర్‌లోని హాస్పిటల్‌లో చేర్పించారు. హాస్పిటల్ యజమాన్యం కుమారి సనాఖానం వైద్యానికి శస్త్ర చికిత్సకు దాదాపు ఐదు లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో ఎటు పాలు పోనీ పరిస్థితిలో టీఆర్ఎస్ కౌన్సిల్ సభ్యులు రాగి వనజ అశోక్, మామిళ్ల ఆంజనేయులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మెదక్ ఎమ్మెల్యే తక్షణం ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి శస్త్రచికిత్స చేయాల్సిందిగా ఆదేశించారు. శస్త్ర చికిత్సకు సంబంధించిన ఎల్‌వోసిని రూ. 2,50,000లను మంజూరు చేయించారు.

## బీజేపీవి కుట్రపూరిత రాజకీయాలు

- మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-దుబ్బాక

బీజేపీ కుట్రపూరిత రాజకీయాలను అవలం బిస్తుందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బండి సంజయ్‌ను జైల్లోనే ఉంచాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి సీఎం కేసీఆర్‌ను కోరారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డులో చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి,వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, 4వ వార్డ్ కౌన్సిలర్ ఇల్లెందుల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదో తరగతి పేపర్ లీకేజీలో ప్రధాన సూత్రధారిగా తేలిన బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. 14వ వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి, ఏఎంసి డైరెక్టర్ కోల వెంకటస్వామి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జానయ్య, రవి గౌడ్, భాస్కర్, అండం తిరుపతి, బొంబాయి చంద్రయ్య, బాపురాజు, సుంచురాజు బి.కిషన్ పలువురున్నారు.


# నవతెలంగాణ 4



## సిద్దిపేట

శుక్రవారం 07 ఏప్రిల్ 2023


## కంటి సమస్యల నివారణకు పరీక్షలు చేసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

ప్రతి ఒక్కరు తమ కళ్ళ సమస్యల నివారణకు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి కోరారు. తెలంగాణ సర్కార్ ఉచితంగా అందిస్తున్న ఖరీదైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వనిత భూమి రెడ్డి, వైస్ చైర్ పర్సన్, 5వ వార్డు కౌన్సిలర్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, 4వ వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఏప్రిల్ 6 నుంచి 13 వరకు నిర్వహించే ఈ కంటి వెలుగు శిబిరాన్ని వార్డు సభ్యులందరూ వినియోగించుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కోల వెంకట స్వామి గౌడ్, ఆర్ పిలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం



నవతెలంగాణ-గజ్వేల్

ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి సౌమ్య అన్నారు. గురువారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అదనపు సివిల్ జడ్జి శ్రీమతి ప్రియాంకతో కలిసి గజ్వేల్ కోర్ట్ ఆవరణలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున మంచి అలవాట్లను అలవర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞచేయాలన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు రంగాచారి డాక్టర్ సౌజన్య మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా పదో తరగతి పరీక్షలు

నవతెలంగాణ-దుబ్బాక

పదో తరగతి వార్షిక పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ అన్నారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని జిహెచ్ఎస్ (కేసీఆర్ స్కూల్), జెడ్పీ జిహెచ్ఎస్, పురపాలిక కేంద్రంలోని లచ్చపేట వార్డులో గల జెడ్పీహెచ్ ఎస్,టిఎస్ మోడల్ స్కూళ్లలో ఏర్పాటు చేసిన 4 పరీక్ష కేంద్రాల్లో గురువారం జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు 774 మంది విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారని స్పష్టం చేశారు.

## అంధత్వ నివరణ కోసం కంటి వెలుగు

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ డెస్క్

వర్గల్ మండలంలోని మజీద్ పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యమాన్ని ప్రారంభించారు. ఈ కార్యమానికి ముఖ్య అథితిగా ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో పథకాలను అమలు పరుస్తుందన్నారు. అన్ని పథకల్లోకెళ్ల 'కంటి వెలుగు' పథకం పల్లె ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అందత్వ నివారనే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నవారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లతా శివరాములు గౌడ్, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, జడ్పిటిసి బాలమల్లు యాదవ్, మండల పార్టీ ప్రెసిడెంట్ వేలూరు వెంకట్ రెడ్డి, వర్గల్ మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ లింగ నాగరాజు, బీసీ సెల్ ప్రెసిడెంట్ మురళి గౌడ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గుంటుకు మహేష్, ఉపాధ్యక్షులు కోడిపట్ల లక్ష్మణ్, సీనియర్ నాయకులు పూదరి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నిత్యావసర సరుకుల అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మహనీయుల మాసాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు గజ్వేల్ విద్యుత్ శాఖ ఆర్టిజన్ ఉద్యోగి కరెంట్ సురేష్ నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలు లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. కార్మికులకు తనకు తోచినంతలో సహాయం అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తదితరులున్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుండారం గ్రామంలో ఎన్ఆర్జీఎస్ రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం జెడ్పీటీసీ కనగండ్ల కవిత సర్పంచ్ శెట్టి లావణ్య, ఎంపీటీసీ ఎలుక లతతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎఎంసీ చైర్మన్ రాజయ్య, ఉప సర్పంచ్ రాము, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ నిర్వాసితులకు ఇండ్ల పట్టాల పంపిణీ

- హర్షం వ్యక్తం చేస్తున్న భూనిర్వాసితులు



నవతెలంగాణ-తొగుట

గ్రామస్థులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని సర్పంచ్ కొలి చల్మ స్వామి హామీ ఇచ్చారు. గురువారం మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురై గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మాపూర్ గ్రామ భూ నిర్వాసితులకు సమీకృత భవనంలో సర్పంచ్ కొలి చల్మ స్వామి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 160 మంది లబ్ధి దారులకు ఇంటి పట్టాలను,191 లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశామని తెలి పారు.32 మంది లబ్ధిదారులకు పట్టాలు రావాల్సి ఉన్నాయని, అవి రాగానే మిగతా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. ఇప్పటి వరకు పట్టా లు రాని వారు అధైర్య పడవద్దని, అందరికి న్యా యం జరిగే వరకు నిర్వాసితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఓపెన్ ప్లాట్లు, ఇంటి పట్టాలు అందుకున్న నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. పట్టాలను అందజేసిన సర్పంచ్ స్వామికి భూ నిర్వాసితులు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికోద్యమ నిర్మాత కామ్రేడ్ రణదీవేకు జోహార్లు








నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

బ్రిటిష్ కాలంలోనే కార్మికులను ఐక్యం చేసి కార్మిక హక్కులకై అలుపెరుగని పోరాటాలు చేసిన మహోన్నతమైన వ్యక్తి బీటీ రణదివే అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల్ స్వామి అన్నారు. సిద్దిపేటలోని సీఐటీయు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోపాల్ స్వామి మాట్లాడుతూ నేడు కార్మికులు అనుభవిస్తున్న చట్టాలు నాటి పోరాటాల వల్లనే వచ్చాయన్నారు. మహారాష్ట్రలోని ముంబైలో గిర్నీ కార్మికుల హక్కులకై, రైల్వే కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలను నిర్వహించారన్నారు. 1970లో ఆవిర్భవించిన సీఐటీయూకు మొట్టమొదటి అధ్యక్షునిగా ఆయన పాత్ర కార్మిక వర్గానికి నేటికీ ఒక దిక్సూచిగా నిలిచిందన్నారు. ఆయన సమాజంలోని దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా నిర్మించిన ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. నేటి పాలకులు నాడు సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను బానిసలను చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులను మతం పేరున చీల్చి పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా విధానాలను రూపొందిస్తున్నారని అన్నారు. మొత్తం దేశ సంపదలో కార్మిక వర్గం తమ పాత్రను నిర్వహిస్తున్న వారికి రావలసిన వాటా రావడం లేదని కనీస వేతనాలు కూడా అందడం లేదని అన్నారు. నేటి పాలకులు కార్మికుల శ్రమను దోచి పెట్టుబడుదారులకు కట్ట పెడుతున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. బీటీ రణదీవే ఆశయం కొరకు కార్మికవర్గం లక్ష్యాలను నిర్ధారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మామిడాల కనకయ్య, లింగంపేట ఎల్లయ్య, కూతురు స్వామి, మల్లేశం, ర్యాకం అశోక్, రాజ నర్సింహారెడ్డి, లగిశెట్టి వెంకటేశం పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక గజ్వేల్ సీఐటీయూ కార్యాలయంలో వ్యవస్థాపకులు రణదీవే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీటీ రణదీవే భారతదేశం స్వాతంత్రం రాకముందే బ్రిటిష్ కాలంలోనే బ్రిటిష్ ప్రభుత్వంతో కార్మిక హక్కుల కోసం అనేక ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. భారతదేశంలోని మొట్టమొదటి ట్రేడ్ యూనియన్ ఏఐటీయుసీ ఏర్పాటులో వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నారన్నారు. స్వాతంత్రానంతరం కార్మికుల హక్కులకు భంగం కలుగుతున్న సందర్భంలో కార్మిక హక్కుల కోసం భారతదేశంలో మరో ట్రేడ్ యూనియన్ అవసరమని సీఐటీయూ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారన్నారు. సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులుగా కార్మిక హక్కుల కోసం అనేక పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యం.డి కుతుబుద్దీన్, కొట్టాల యాదగిరి, కె.లింగం, ఆర్ శ్రీనివాస్, రంగు శ్రీనివాస్ జి, రమేష్, భోజు రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

కార్మికోద్యమ నేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదివే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్ప కాయల శోభ అన్నారు. బీటీ రణదివే వర్ధంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మహా నాయకులు బీటీ రణదివే అని అన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల పొట్టలు కొడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రాళ్ల బండి భాస్కర్, నాయకులు పోలోజు శ్రీహరి,రాళ్లబండి నాగరాజు, బండ కింది అరుణ్ కుమార్, ఎండి. హజ్గర్, మేర్గోజు రామచంద్రం,బి.రమ తదితరులు పాల్గొన్నారు.

## యువతను మోసం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు

- లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సనాధి భాస్కర్



నవతెలంగాణ కొమురవెల్లి

రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను పూర్తిగా మర్చిపోయి మోసం చేస్తున్నాయని డివైఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి సనాధి భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని తపస్ పల్లి గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసినట్లే చేసి పరీక్ష పత్రాలు లీకేజీల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతు యువతను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటు పరం చేసి ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎత్తివేసిన చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి సబ్సిడీ స్కీంలను తిరిగి పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పరీక్ష పేపరు లీకేజీలకు బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకొని పరీక్షల వల్ల నష్టపోయిన యువకులకు నష్టపరిహారంతోపాటు వచ్చే పరీక్షలలో ఎలాంటి పరీక్ష ఫీజులు లేకుండా పరీక్షలు రాసే అవకాశం కల్పించాలన్నారు లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

### డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ ఎన్నిక

డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షులుగా లకుడబోయిన నర్సింలు, కార్యదర్శిగా మలకని రాజు ఉపాధ్యక్షులు ఈగ రాము పుట్ట సందీప్ సహాయ కార్యదర్శిగా కొండపాక కృష్ణ ఈగ కరుణాకర్ కమిటీ సభ్యులుగా పుట్ట రమేష్ కే నర్సింలు ఎం శ్రీనివాస్ ఆర్ నర్సింలు ఈగ స్వామి రామచంద్రం ప్రశాంత్ స్వామి రమేష్ చంద్రము ఎన్నికయ్యారు ఎన్నికైన నూతన కమిటీకి జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## సబ్సిడీపై స్ప్రింక్లర్ల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని కల్లేపల్లిలో రైతులకు రాయితీ స్ప్రింకర్లను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం పంపిణీ చేశారు. ఉద్యానవన శాఖ అద్వర్యంలో అందజేస్తున్న రాయితీ స్ప్రింకర్లను రైతులు సద్వినియోగం చేసుకుని లాభదాయక పంటలు పండించాలని ఎమ్మెల్యే రసమయి రైతులకు సూచించారు. జెడ్పీటీసీ కనగండ్ల కవిత, బీఆర్ఎస్ మండల, గ్రామ అనుబంధ కమిటీల నాయకులు, రైతులు హజరయ్యారు.

## గాయత్రీ మాత ఆలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిదిలో చల్మెడ గ్రామంలోని శ్రీ తిరుమల గాయత్రి మాత ఆలయంలో గురువారం 31వ వార్షికోత్సవంలో భాగంగా మూడవ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పద్మాదేవెందర్ హాజరయ్యారు. ఆలయంలో గాయత్రిమాత మహా యజ్ఞం, పూర్ణహుతి, పుష్పార్చన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవెందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగే గాయత్రి వార్సికోత్సవాలల్లో పాల్గొనడం అదృష్టమన్నారు. గాయత్రిమాత మంత్రం ఒక పవిత్రమైన మంత్రమన్నారు. ఈ మంత్రం పట్టించినట్లయితే సర్వరోగాలు దూరమవుతాయన్నారు. భక్తులందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్వకుంట గ్రామానికి చెందిన ముత్యాలుకు వికలాంగుల సంక్షేమ పథకం కింద రూ. 50 వేల చెక్కును ఎమ్మేల్యే పద్మాదేవెందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రపాల్, నార్సింగి సర్పంచ్, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్, బోనాల శ్రీనివాస్. ఎంపీపీ సిద్దరాములు, గ్రామ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ , బాస్కర్ రావు, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, పిఎసిఎస్ చైర్మన్ బాజ చంద్రం, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్, మావురం రాజు, లక్ష్మి నర్సింలు, , తమ్మలి రమేష్, పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు అనుమతి లేదు

- అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్. మహేందర్




నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

టెన్త్ పరీక్ష కేంద్రాలలోకి ఎవరికి మొబైల్ ఫోన్ల అనుమతి లేదని అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎస్. మహేందర్ అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని గవర్నమెంట్ న్యూ హై స్కూల్, రావుస్ మై టెక్నో స్కూల్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సెంటర్‌లను ఆయన సందర్శించి, బందోబస్తును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఇన్విజిలేటర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది, విధులు నిర్వహించే ఇతర అధికారులు ఎవ్వరు కూడా సెల్ ఫోన్ తీసుకొని వెళ్లవద్దని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి ఎస్కార్ట్ ద్వారా పరీక్షా కేంద్రాలకు పేపర్ తీసుకొని వెళ్లాలని, పరీక్ష పూర్తయిన తర్వాత పోస్ట్ ఆఫీస్ వరకు ఎస్కార్ట్‌గా వెళ్లాలని పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచించారు.

## బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని బస్టాండ్‌లో సత్యసాయి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్.రాజమౌళి గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు సత్యసాయి సేవా సమితి ముందుకు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా సత్య సాయి సేవ సమితి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కిర్దీన్, డిపో మేనేజర్ సురేఖ, కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు . సంతోష్ గుప్తా, సత్య సాయి సేవ సమితి గజ్వేల్ విభాగ సభ్యులు వెంకటేష్, వెంకట్ నరసింహారెడ్డి, రాములు, శంకరయ్య, చంద్రారెడ్డి, రాజయ్య, శ్రీహరి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక




నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా లింగాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జాన సంతోష్, కోశాధికారిగా బ్యాగరి శంభులింగం, ప్రధాన కార్యదర్శిగా ముద్రకోల యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా భాస్కర్ గౌడ్, కొండల్ రెడ్డి, కుమార్ బాబు, నగేష్,రాజు, గణేష్‌లను ఎన్నుకున్నారు.

## 12న పోలీస్ స్టేషన్‌లలోని వాహనాల వేలం పాట

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

అన్‌టన్ ప్రాపర్టీ కింద జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఉన్న 76 వాహనాలకు ఈ నెల 12న వాహనాల వేలం పాట నిర్వ హించనున్నట్లు సీపీ.ఎన్. శ్వేత అన్నారు. వేలం వేసే వాహనాలలో 66 మోటార్ సైకిళ్ళు, 05 ఆటోలు, 05 ఫోర్ వీలర్ వాహనాలు మొత్తంగా 76 వాహనాలపై 102 సిఆర్పిసిలో కేసు నమోదు చేయడం జరిగిందని, గత ఆరు నెలల నుంచి ఆ వాహనాల కోసం ఎవరు రానందున అన్‌టన్ ప్రాపర్టీగా పరిగణించి వేలం వేయడం జరుగుతుందన్నారు. 12వ తేదీన ఉదయం 09:00 గంటలకు పెద్ద కోడూరు గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్‌లో వేలం వేయబడుతుందని, ఆసక్తికలిగిన వారు వేలం పాటలో పాల్గొని వాహనాలు స్వాధీనం చేసుకోవాలని కోరారు. బహిరంగ వేలంలో పాల్గొనాలనుకునేవారు, వారికి సంబంధించిన ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డులు, ఇతర వివరాలు గల పత్రాలు వారి వెంట తీసుకొని రావాలని, మరిన్ని వివరాలకు పోలీస్ కంట్రోల్ రూమ్ 8333998699, ఎంటీ సెక్షన్ ఇంచార్జ్ ఏఎస్ఐ వెంకటేశం 9440504908, సెక్షన్ కానిస్టేబుల్ విజయ్ కిరణ్ 9550936373 లను సంప్రదించాలని అన్నారు.

## మొక్కల సంరక్షణపై శ్రద్ధ చూపాలి



నవతెలంగాణ-బెజ్జంకి

వేసవికాలంలో నర్సరీల్లోని మొక్కలపై గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఏపీడీఓ ఒబులేస్ సూచించారు. గురువారం మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ నర్సరీని ఏపీడీఓ ఒబులేస్ సందర్శించి మొక్కలను పరిశీలించారు. సర్పంచ్ అన్నాడీ సత్యానారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ



నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంలోని వీరభద్ర కళామందిర్ ఏరియాలో పవనసుత భజన మండలి వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం సీఐ సత్య నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ సత్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పవనసుత భజన మండలి సభ్యులను అభినందించారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



నవతెలంగాణ-మద్దూరు

అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను చేర్యాల ఏడీఏ రాధిక గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా మండలంలోని ధర్మా రం మద్దూరు గ్రామాలలో పంట పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధర్మారం గ్రామంలో 16 మంది రైతులకు చెందిన 46 ఎకరాలు మద్దూరు గ్రామంలో 22 మంది రైతుల వరి పంట 66 ఎకరాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊట్ల రవీందర్ రెడ్డి ఏవో రామకృష్ణ ఏ ఈ ఓ రాకేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## అంధత్వరహిత తెలంగాణే లక్ష్యం

- బద్దిపడగలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-నంగునూరు

అందత్వ రహిత తెలంగాణ కావాలంటే ప్రతి ఒక్కరూ కంటి పరీక్ష చేయించుకోవాలని జెడ్పీటీసీ తడిసిన ఉమా తెలిపారు. గురువారం నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వేముల కొండల్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ అంజలితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రంలో చేపడుతున్న అందత్వ రహిత తెలంగాణ కావాలంటే ప్రతి ఒక్కరూ కంటి పరీక్ష చేయించుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా కంటి పరీక్ష చేసి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల జ్యోత్స నర్సింహారెడ్డి, క్యాంపు డాక్టర్ సునీత దేవి, ఆప్తమాలజీ సాదక్ అలీ, పీహెచ్ఎన్ హేమలత, సూపర్ వైజర్ వెంకటరమణ, ఏఎన్ఎం దేవమని, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, వైద్య బృందం, గ్రామ ఉప సర్పంచ్ రేపాక రాజేందర్, సొసైటి డైరెక్టర్ సాదుల చంద్రమౌళి, బీఆర్ఎస్ నాయకులు వెంకటరాజాం, కనకయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు మెంబర్లు సంజీవ్, నగేష్, బాబు, శ్రీనివాస్, ఎ. శ్రీనివాస్, సుంచు స్వామి, టీ. రాజు, మాంకాల సారయ్య, బీఆర్ఎస్వీ మండల కో ఆర్డినేటర్ తప్పేట పర్శరాములు, బాలరాజు, ఎస్.మహేష్, గ్రామ పంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు.

## చౌటపల్లి గ్రామాన్ని హుస్నాబాద్‌లో కలపాలి



నవతెలంగాణ-మెదక్ డెస్క్ : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో ప్రకారం అక్కన్నపేట మండలం లోని జనగామ, కేశవాపూర్, రేగొండ, గౌరవెల్లి గ్రామాల ను హుస్నాబాద్ మండలంలో విలీనం చేసింది. హుస్నాబాద్ మండలం తమ గ్రామానికి అన్ని రకాలుగా అనుకూలంగా, సౌకర్య వంతంగా ఉంటుందని, అందుకే చౌటపల్లి గ్రామాన్ని కూడా అక్కన్నపేట మం డలంలో నుంచి తీసేసి హుస్నాబాద్ మండలంలో విలీనం చేయాలని కోరుతూ చౌటపల్లి గ్రామస్తులు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఎస్.కె అబ్దుల్ రెహమాన్‌కు మానవత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు చుంచు పరంధాములు, జనగామ వేణుగోపాలరావులు అందించారు.

## పిడుగుపాటుతో మూగజీవాలు మృతి



నవతెలంగాణ-మద్దూరు : పిడుగుపాటుతో ఆవు పాడి గేదె మృతి చెందిన సంఘటన రేబర్తి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మనలోని రేబర్తి గ్రామానికి చెందిన బెల్లపు యాదయ్యకు చెందిన ఆవు వంగపల్లి రాములు కు చెందిన పాడి గేదే పిడుగుపాటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు ఆవును పాడిగేదెను కోల్పోయిన రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన రాసాల మల్లయ్య(60) ఇటీవల మృతి చెందాడు. గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న తోటి వారిని ఆదుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు గోగు మల్లేశం సి.హెచ్ శ్రీనివాస్ స్కూల్ చైర్మన్ బచ్చలి జాహంగీర్, బచ్చలి సతీష్. ఎలుక మల్లేశం., పుట్ట కృష్ణ, చిట్టమైన మల్లేశం, గోగు రాజయ్య, గోగు బాలయ్య, కొరివి నాగరాజు,గోగు రాజు, తదితరులున్నారు.

## రెండు తలల దూడ్డ జననం

నవతెలంగాణ-నంగునూరు



పాడి గేదె రెండు తలల దుడ్డెకి జన్మనిచ్చిన సంఘటన నంగునూరులో జరిగింది. నంగునూరులో కొండిల్ల తిరుపతి అనే రైతు పాడి గేదె చుడితో ఉండటంతో వెటర్నరీ సిబ్బంది సహాయంతో ప్రసవం చేశారు. రెండు తలల దుడ్డె జన్మించిన కొద్దీ సేపట్లో మృతి చెందినది వెటర్నరీ సిబ్బంది బాలరాజు తెలిపారు.

## అదుపుతప్పి బావిలో ట్రాక్టర్ బోల్తా

డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

నవ తెలంగాణ మెదక్‌డెస్క్



పాడుబడిన బావిలో ట్రాక్టర్ అదుపుతప్పి పడిపోయిన ఘటన మిరుదొడ్డి మండలం ధర్మారంలో చోటు చేసుకుంది. తీవ్ర గాయాలైన ట్రాక్టర్ డ్రైవర్‌ను బయటికి తీసి కురవడానికి రెండు గంటలకు పైగా ప్రయత్నించారు. బావిని మట్టితో పూడ్చే క్రమంలో ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బావిలో పడిపోయినట్లు స్థానికులు తెలిపారు. డ్రైవర్ బావిలోని ట్రాక్టర్లో చిక్కుకోవడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై శ్రీధర్ గౌడ్ గ్రామస్తుల సహకారంతో రెండు గంటల పాటు శ్రమించి డ్రైవర్ దుర్గుల్‌ను బయటికి తీశారు. తీవ్ర గాయాలుతో ఉన్న దుర్గుల్‌ను వెంటనే 108లో సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం నుంచి డ్రైవర్ బయటపడడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. బావిలో నుంచి డ్రైవర్లు బయటికి తీయడానికి సాహసం చేసిన గ్రామస్తులు బాగులు, పరశురాములు, గంగిరెడ్డుల స్వామి, దుర్గారెడ్డిని స్థానికులు అభినందించారు.

## ఎంపీ పదవి నుంచి బండిని తొలంగించాలి

నవతెలంగాణ - సిద్దిపేట



పదో తరగతి ప్రశ్న పత్రాల లీకేజీలో సూత్రధారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని ఎంపీ పదవి నుంచి తొలగించాలని సర్పంచ్ బైరి హంసకేతన్ రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వార్ధ రాజకీయాల కోసం పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. అధికారం కోసం ఏమైన చేస్తారా, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి రాజకీయంగా ఎదగడానికి విద్యార్థుల జీవితాలు నాశనం చేయడం సరికాదు అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు, విద్యార్థులు కలిసి బీజేపీ పార్టీ నాయకులను తరిమి కొడతారని హెచ్చరించారు. ఉపసర్పంచ్ మొత్కు రవి పాల్గొన్నారు.

## ముగిసిన సీతారాముల ఉత్సవాలు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఐదు రోజుల పాటు జరిగిన వేడుకలు గురువారం ముగిశాయి. బద్రాచలంలో సీతరాముల కల్యాణం తరువాత రెండవ రోజున రాంపూర్ లో వేడుకలు జరిపించడం వందల సంవత్సరాల నుంచి ఆనవాయిగా వస్తోంది. ఉత్సావాల్లో భాగంగా మొదటి రోజు సీతారాముల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి పెళ్లి వేడుకలు జరిపించారు. బద్రాద్రి రామయ్య ఆలయం నుంచి తెచ్చిన అక్షింతలతో స్వామివారి కల్యాణం వైభవంగా జరిపించారు. హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. కల్యాణానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శనివారంతో ప్రారంభమైన సీతారాముల ఉత్సవాలు ఊరేగింపుతో ముగిశాయి. సర్పంచ్ అనగోని లక్ష్మి, ఎంపీటీసీ నవీన్ కుమార్, ఉత్సవ కమిటి సభ్యులు,నాయకులు పర్షరాములు, కిష్టారెడ్డి, శ్రావణ్, తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో మండలం ముందంజ

నవతెలంగాణ-నంగునూరు



ఆయిల్ ఫామ్ సాగులో నంగునూరు మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంది. సిద్దిపేట జిల్లాలో 8,500 ఎకరాల విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేయబడుతుంది. కాగా నంగునూరు మండలంలో 1400 ఎకరాల ఆయిల్ ఫాం సాగు చేయబడి జిల్లాలో మొదటి స్థానంలో ఉంది. గత ఆర్థిక సంవత్సరం సాగు చేయబడిన మొక్కలలో పూత దశ ప్రారంభమైంది. ఈ పూత దశ మొక్క నాటిన 12 నుంచి 14 నెలల్లో ప్రారంభమవుతుంది. ప్రారంభమైన పూతలను 30 నెలల వరకు తీసివేయాలి. ఈ ప్రక్రియను అబ్బులేషన్.. అంటారని ఆయిల్ పామ్ కో-ఆర్డినేటర్ శ్రీకర్ రెడ్డి తెలిపారు. అబ్బులేషన్ చేయడం వల్ల మొక్క మాను బాగా పెరిగి దిగుబడి అధికంగా ఉండడానికి ఆస్కారం వుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 12,000 ఎకరాల్లో సాగు చేయుటకు ప్రణాళిక చేయబడగా ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఆయిల్ సాగును పెంచడం కోసం రాష్ట్ర మంత్రి హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులు, రైతులతో మాట్లాడుతూ సాగు కోసం ప్రోత్సాహిస్తున్నారు. కాగా మండలపరిధిలోని నర్మెట గ్రామ శివారులో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభం అవుతున్నాయి.ఆయిల్ పామ్ లో కోతులు ,పందుల బెడద లేక పోవడంతో పాటు లాభాలు ఎక్కువగానే ఉంటాయని సంబంధిత అధికారులు తెలియజేయడంతో పాటు పరిశ్రమ సమీపంలో నిర్మాణం అవుతుండడంతో ఇక్కడి ప్రాంత రైతులు సాగుకోసం ఆసక్తి చూపుతున్నారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థను,మొక్కలు ఇవ్వడంతో రైతులకు సాగు ఖర్చు తక్కువగానే వస్తుంది. రైతులు అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## గుండె ఆగిపోయిన పేషెంట్‌కు తిరిగి ప్రాణం పోసిన వైద్యులు

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లోని అదితి హాస్పిటల్‌లో గుండె ఆగిపోయిన పేషెంట్ కు వైద్యులు వైద్యం చేసి ప్రాణాలు కాపాడారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 21న వర్గల్ మండలం వేలూరు గ్రామానికి కొత్తింటి లక్ష్మి అనే వృద్ధురాలు శ్వాసకోశ సమస్యతో బాధపడుతుండగా ఆమె కుటుంబ సభ్యులు ఆమెను ప్రజ్ఞాపూర్ అదితి ఆసుపత్రికి తెచ్చారు. దీంతో డ్యూటీలో ఉన్న వైద్యుడు లోకేష్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని వైద్య పరీక్షలు నిర్వహించారు. మరుసటి రోజు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సిద్ధార్థ ఆ పేషెంట్ ను చూసి ట్రీట్మెంట్ ప్రారంభించగా, వెంటనే ఆమె గుండె ఆగిపోవడంతో ఎమర్జెన్సీ ట్రీట్మెంట్ ఇచ్చి, సీపీఆర్ చేసి ఐసీయూ టీం సహకారంతో వైద్యం నిర్వహించి పేషెంట్‌ను బతికించారు. ఆ పేషెంట్ మెల్లగా ట్రీట్ చేసుకుంటూ వచ్చిన తర్వాత సమస్యను తగ్గించడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఒకానొక సందర్భంలో ప్రాణాలు పోతాయనుకున్న పేషెంట్‌కు డాక్టర్ సిద్ధార్థ్ , డాక్టర్ నగేష్, డాక్టర్ జీవన్ లు వైద్యం చేసి బతికించారు. అదితి హాస్పిటల్ 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు.

## బండి సంజయ్ అరెస్టు అక్రమం

నవతెలంగాణ-తొగుట



రాజకీయంగా బీజేపీని ఎదుర్కొనలేక బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేస్తుందని బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షుడు విభీషన్ రెడ్డి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం అర్ధ రాత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సంజయ్‌ని రాజకీయంగా ఎదుర్కోలేక ప్రశ్నించే గోతులని తొక్కెయ్యలని, ప్రతిపక్షాలను అనగా దొక్కలని రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టు లు చేసి జైలుకు పంపుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలి ప్రతి పక్షాలను అనగ దొక్కాలని చూడడం సిగ్గు చేట న్నారు. రాష్ట్ర ప్రభు త్వం బండి సంజయ్‌కి వెంటేనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భేషరతుగా అక్రమ కేసును తొలగించి విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్,స్వామి రెడ్డి,బిజెపి మండల ప్రధానకార్యదర్శి పరమేష్ ముదిరాజ్, ఎల్లారెడ్డిపేట ఉప సర్పచ్ ప్రవీణ్ రెడ్డి, మండల యువమోర్చ అధ్యక్షుడు కళ్యాణ్ దాస్,యెస్సి మోర్చ అధ్యక్షుడు ఆంజ నేయులు, బిజేవైఎం జిల్లా కార్యదర్శి నవీన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి సాగర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బాల్ రెడ్డి, శక్తి కేంద్రానహ ఇంఛార్జి సాగర్, గుల్ల రాజు, స్వామి, రమేష్, మహేష్, మురళి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం అంగడి బజార్ హనుమాన్ దేవాలయం ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ శోభయాత్రలు నిర్వహించారు. ఓ పక్క రాముని మరోపక్క హనుమాన్ భారీ కటౌట్లతో ప్రజా ప్రతినిధులు, యువత శోభయాత్రలో పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా సుమారు రెండు కిలోమీటర్ల పొడుగునా అడుగడుగునా మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు హనుమాన్ జయంతి సందర్భంగా పలుచోట్ల మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేసి పాల్గొన్న యువకులకు పంపిణీ చేశారు. గజ్వేల్ పట్టణం పూర్తిగా హనుమాన్ చంద్రముగా మారింది. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్ యువకులు, ఆంజనేయ స్వామి మాల దారణ చేసిన స్వాములు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహాన్ని గ్రామం పురవీధుల నుండి ఊరేగించారు. భజనలు, సంకీర్తనలు, చేసుకుంటూ ఆంజనేయ నామస్మరణ చేశారు. చిన్నారులతో సహా, పెద్దల వరకు ఆంజనేయ స్వామి భక్తిలో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమానికి



మున్సిపల్ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్య లక్ష్మీ దుర్గాప్రసాద్, వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం,ఎల్లేషం, నాయకులు కన్న యాదవ్,అర్జం మహేష్, కళ్యాణ్, రవీందర్, స్వామి, సాయి మహేష్,ఎం.ఎస్ వెంకట్,ఎల్లా వెంకటేష్, ఆంజనేయ స్వాములు నర్సింలు, ఎక్కల దేవి కనకయ్య, నాగపురి రమేష్, సంపత్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-తొగుట:** అనుమాన్ జయంతి పురస్కరించుకుని మండల కేంద్రం భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. గురువారం మండల కేంద్రం హనుమాన్ భక్తులు ఆంజనేయ స్వామి ఆలయం నుండి గ్రామంలో అన్ని వీధులను భక్తులు కలియ తిరిగారు.

## ఆర్ఎంపీ డాక్టర్ సురేష్ చౌదరి మృతి



నవ తెలంగాణ మెదక్‌డెస్క్

వట్ పల్లి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఆర్ఎంపీ డాక్టర్ సురేష్ చౌదరి మృతి చెందారు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా నుంచి 1985లో ఈ ప్రాంతానికి చేరుకొని వట్‌పల్లిలో ఒక చిన్నపాటి పూరిగుడిసెలో వైద్య సేవలను ప్రారంభించారు. క్రమక్రమంగా మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ఇంటికి వెళ్లి వైద్య సేవలను అందించారు. 2021 సంవత్సరంలో భవనం నిర్మించుకున్నారు. వెంకట భాజా శస్త్రకం పొందినందున ఆశ్రమంలో అంత్యక్రియలు నిర్వహించారు. అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అంత్యక్రియలో పాల్గొని మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు ఆయా పార్టీలకు అతీతంగా నాయకులు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 8న రెడ్ల ఆత్మీయ భారీ బహిరంగ సభ

నవ తెలంగాణ - సిద్దిపేట



ఈ నెల 8న రెడ్ల ఆత్మీయ భారీ బహిరంగ సభ ఉందని రెడ్డి ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధి వట్టిపల్లి రాజిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలోని బైరి అంజయ్య గౌడ్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు జరుగుతుందని తెలిపారు. రెడ్లందరూ ఏకమై రెడ్డి కార్పొరేషన్ సాధన కోసం సభకు భారీగా తరలివచ్చి, సభను విజయవంతం చేయాలని కోరారు.

## బీసీలు ఏకమై నైజాం పాలనను కూలదోయాలి

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలన కొనసాగుతోందని ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్య దర్శి కడారి నరేంద్ర అన్నారు. బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా పల్లెపల్లెకు ఓబీసీ, ఇంటింటికి బీజేపీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని నైజాం నిరంకుశ పాలన కు నిదర్శనంగా కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉన్న బీసీలను అనగదొక్కుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని బిసిలు ఏకమై కులదోయాలని సూచించారు. తాతల నాడు నైజాం పాలనను అంతమొందించిన పెద్దల మాదిరిగా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వా న్ని ఎక్కడికక్కడ ఓడించకుంటే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలమ దొరల పాలన పోవాలంటే అన్ని కులమతాలు, జాతులు ఏకమైతే గాని సాధ్యం కాదన్నారు.తెలం గాణ రాష్ట్రం సాధ్యమైతే అభివృద్ధి సంక్షేమం జరు గుతుందని రాష్ట్ర ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశారని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వాని గద్దె దించేందుకు సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చా పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.బీజేపీ సీనియర్ నాయకుడు విభీషన్ రెడ్డి, కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి,యువ మోర్చా జిల్లా కార్యదర్శి నవీన్ రెడ్డి,బీజేపీ మండల ఉప అధ్యక్షుడు ఐలి గొండ చంద్రశేఖర్ గౌడ్,స్వామి రెడ్డి,ప్రధాన కార్యదర్శి పరమేష్,యువ మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్ దాస్,దళిత మోర్చా అధ్యక్షుడు ఆంజనేయులు,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సాగర్,భూత్ అధ్యక్షుడు బాల్ రెడ్డి,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీలో చేరిన నాయకులు



నవతెలంగాణ-జగదేవపూర్

అంబేద్కర్ ఆశయ సాధన కోసం తను కలలు కన్న బహుజన రాజ్యం రావాలంటే ఒక్క బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యమని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలోనే అది సాధ్యమవుతుందని జగదేవపూర్ మండల నాయకులు బిఎస్పీ పార్టీలో చేరారు. జగదేవపూర్ మండల పరిదిలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన అంబెద్కర్ యూత్ గురువారం బిఎస్పీ పార్టీలో చేరారు.జై భీమ్...జై బిఎస్పీ ...జై ఆర్ ఎస్పి అంటూ బహుజన్ సమాజ్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. అర్ యస్ ప్రవీణ్ కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం దక్కలంటే ఒక బహుజన్ సమాజ్ పార్టీ ద్వారానే సాధ్యమైతుందన్నారు. అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారం రావాలంటే దళిత బహుజన శక్తి ఏకం కావాలని అన్నారు. చేరిన వారిలో వీరితో పాటు మల్లేష్, ప్రవీణ్ కుమార్, కనకయ్య,గణేష్,రాజు, మల్లేష్, నాగరాజు, కుమార్, ఆనంద్ చంద్రయ్య, నర్సింగరావు, నర్సింలు, ఎల్లం, యాదగిరి, సుధాకర్, నర్సింలు, అశోక్, మైసయ్య ప్రమోద్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

ఈనెల 8న నిర్వహించే రెడ్డిల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ మండల కమిటీ ప్రతినిధి జొర్రి గల మల్లారెడ్డి కోరారు. గురువారం మండలంలోని కిష్టంపేట, గౌరాయపల్లి, రాం సాగర్, మర్రి ముచ్చాల గ్రామాలలో రెడ్డి ఆత్మీయ సమ్మేళన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలోని పొన్నాల బైపాస్ రోడ్డులో బైరి అంజయ్య గార్డెన్లో నిర్వహించే రెడ్డిల ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి గ్రామం నుంచి రెడ్డి కులస్తులు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ కే సి నాయకులు దండ్యాల లక్ష్మారెడ్డి అక్కినపల్లి నరేందర్ రెడ్డి, బొడిగం కృష్ణారెడ్డి, బొంగు చంద్రశేఖర్ రెడ్డి, దండ్యాల బిక్షపతి రెడ్డి, దండ్యాల కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, పలు గ్రామాల రెడ్డి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బైరాన్ పల్లిలో కంటి వెలుగు ప్రారంభం



నవ తెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్ ఎంపిటిసి నందన బోయిన నర్సింలు ముదిరాజ్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## చేబర్తిలో బలగం సినిమా ప్రదర్శన



నవతెలంగాణ-మర్కుక్

కుటుంబ బాంధవ్యాలు ఇతివృత్తంగా ఇటీవల విడుదలైన 'బలగం' సినిమాను మండలంలోని చేబర్తి గ్రామంలో సర్పంచ్ ఎర్రబాగు అశోక్, గ్రామ పంచాయతీ పాలకవర్గం,పోయిల కనకయ్య అధ్వర్యంలో సినిమా ప్రదర్శనను గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద నిర్వహించారు. నలుగురు కలిస్తే చాలు ఆ సినిమా గురించే మాట్లాడు కుంటున్నారు.. కుటుంబ కలహాలతో బంధాలు ఎలా దెబ్బతింటున్నాయో దానిపై కథనం నడుస్తోంది. బలగం సినిమా ఓటీటీలో రిలీజ్ అయిన తర్వాత పల్లె ప్రజలకు ఉచితంగా చూపించడానికి కొంత మంది నేతలు ఊరి నడుమ స్క్రీన్లను ఏర్పాటు చేసి సినిమాను ఏర్పాటు చేస్తున్నారు. చిన్న పిల్లల నుంచి మొదలుకొని వృద్దులు చూస్తున్నారు

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



















**నవతెలంగాణ-కొమురవెల్లి:** కొమురవెల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షుడు దండ్యాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కో కన్వీనర్ దాండ్యల లక్ష్మారెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు కుడికుడి మల్లేశం మండల ప్రధాన కార్యదర్శి బోడగం కృష్ణ రెడ్డి ఉపాధ్యక్షులు స్వాములపల్లి భిక్షపతి గన్నెబోయిన శ్రీనివాస్ సానాది కరుణాకర్ పబ్బోజు రాజు చారి కిసాన్ మోర్చా ఉపాదక్షుడు వంగ బాపిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్ ఓబీసీ మోర్చా జెనరల్ సేకరేటరీ తిగుళ్ల మహేష్ కార్యదర్శి బచ్చలి రాజు మద్దికుంట కరుణకర్ బస్వరాజు నరేష్ గడ్డం చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-నంగునూరు:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం నంగునూరు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు బెదురు కుమారస్వామి ఆధ్వర్యంలో బీజేపీ జెండావిష్కరణ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని బూటకపు మాటలతో కాలం వెళ్ళదీస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసర యాదమల్లు, వల్లపురెడ్డి రజినీకర్ రెడ్డి,శనిగరం నవీన్ కుమార్, ప్రవీణ్,తిరుపతి రెడ్డి, కృష్ణమాచారి, చిక్కుడు శ్రీనివాస్, చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, పప్పు సురేందర్, బొల్లు తిరుపతి, జీడిపెల్లి రజినీకర్ రెడ్డి, రవి, స్వామి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-మెదక్ డెస్క్ :** మిరుదొడ్డి మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎమ్మెల్యే రఘున్న ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు దేవరాజు ఆధ్వర్యంలో బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులతో కలసి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు శ్రీనివాస్, స్వామీ, భూపాల్, సదానందం, కుమార్, సంజీవ్, రాజు, కర్ణకార్, రాములు, రమేష్, లింగం, గోపి, ఎల్లయ్య, మహేష్, బాలకిషన్, స్వామీ, యాదగిరి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

**నవతెలంగాణ-మర్కుక్:** ప్రజలకు సుస్థిర పరిపాలన అందించే లక్ష్యంతో బీజేపీ పార్టీ ఏర్పాటు చేయటం జరిగిందని బీజేపీ మర్కుక్ మండలాద్యక్షులు తోడుపునూరి రమేష్ గుప్తా అన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 సంవత్సర కాలంలో బీజేపీ అనేక ప్రజాబివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి తిరుపతి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజేందర్ సింగ్, ఎస్సీ మోర్చా అధ్యక్షురాలు ముక్కిడి శాంతమ్మ, బీసీ మోర్చా అధ్యక్షుడు పత్తి మహేష్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అత్తరు సుమ బోనా బాయ్, శ్యామెల్, మొర్సు శ్రీకాంత్ రెడ్డి, ఎండి ఖాదర్, కరుణాకర్, పూస వంశీ ,శ్రీధర్ రెడ్డి తదితరులున్నారు.

**నవతెలంగాణ- గజ్వేల్ :** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో బీజేపీ కార్యాలయం ముందు బీజేపీ పట్టణ మండల అధ్యక్షులు ఉప్పల మదుసుదన్ . పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా అవిష్కరణ కావించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏల్లు రాంరెడ్డి, గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహెష్, మండల అధ్యక్షుడు పల్లే రమేష్ యాదవ్ గజ్వేల్ మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-తొగుట :** పేద ప్రజల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేవైఎం సిద్దిపేట జిల్లా మాజీ ఉప అధ్యక్షుడు విభీషన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం మోడీ ఎంతో కృషి చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, యువ మోర్చా జిల్లా కార్య దర్శి నవీన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్య దర్శి కడారి నరేంద్ర, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ఐలి గొండ చంద్రశేఖర్ గౌడ్, స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరమేష్, యువ మోర్చా అధ్యక్షుడు కళ్యాణ్ దాస్, దళిత మోర్చా అధ్యక్షుడు ఆంజనేయులు, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సాగర్, భూత్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-బెజ్జంకి :** మండల పరిధిలోని దాచారం గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ కిసాన్ మోర్చ జిల్లాధ్యక్షుడు కొలిపాక రాజు బీజేపీ జెండాను ఎగురవేశారు. దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు దీటీ రాజు, బండిపెల్లి సత్యనారాయణ, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-సిద్దిపేట :** భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జెండాను ఆ పార్టీ అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-చిన్నకోడూరు**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిన్నకోడూరు మండలం మైలారం గ్రామంలో బిజెవైఎం నాయకుడు ఏనుగుల సాయికిరణ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోయిన రాకేష్, నిమ్మల అరుణ్, రంగు ప్రవీణ్, జిల్లా అనిల్, ఏనుగుల శేఖర్, వడ్లూరి కనకయ్య, అనారి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చందాపూర్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-తొగుట

బాల్యంలోనే విద్య,సాంస్కృతిక, సంప్రదాయాల అలవర్చుకోవాలని సర్పంచ్ బొడ్డు నర్సింలు అన్నారు. గురువారం మండలంలోని చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల్యం చాలా విలువైనదని, ఒకసారి వెళ్ళిన బాల్యం మళ్ళీరాదన్నారు. పాఠశాలను విడిచి వెళ్ళాక వారికి చదువు చెప్పిన గురువులను మరచిపోవద్దని సూచించారు. విద్యార్థులు బాగా చదివి వారి తల్లిదండ్రులకు, ఊరికి మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు గరిపల్లి సిద్ధేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్క గా చదివి, ఆటపాటల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రావీణ్యం తీసుకు రావాలన్నారు. పాఠశాలకు, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో మంచి పేరు వచ్చేలా కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో బాగా చదివి జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు అరుణ, గంగా, సతీష్ కుమార్, రుఖోద్దీన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.